


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 4 సంచిక: 126, పేజీలు - 08

గురువారం, సెప్టెంబర్ 5, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## బిజినెస్ హబ్‌గా తెలంగాణ

### - పైలెట్ ప్రాజెక్టుగా కొండారెడ్డి పల్లె



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** త్వరలో తెలంగాణ ఒక బిజినెస్ హబ్ గా మారబోతోందని, భవిష్యత్ అవసరాలకు తగ్గట్లుగా విద్యుత్ అందుబాటులో ఉండేలా చూడాలన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఐటీ, ఇండస్ట్రియల్ శాఖలతో సమన్వయం చేసుకుని యాక్షన్ ప్లాన్ రెడీ చేసుకోవాలన్నారు. సోలార్ విద్యుత్ వినియోగం తెలంగాణలో పెరిగేలా చర్యలు చేపట్టాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వంటగ్యాస్ బదులుగా సోలార్ సిలిండర్ విధానాన్ని రాష్ట్రంలో అమలులోకి తేవాలన్నారు. జూబ్లీహిల్స్ నివాసంలో విద్యుత్ శాఖపై రేవంత్ రెడ్డి బుధవారం నాడు సమీక్ష నిర్వహించారు.

**మిగులు విద్యుత్ పై రైతులకు ఆదాయం రావాలి**

సమీక్షలో సీఎం రేవంత్ మాట్లాడుతూ 'డిమాండ్ కు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలి. పలు శాఖల్లో వినియోగంలో లేని భూముల్లో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి అధికారులు చర్యలు తీసుకోవాలి. అన్నదాతలకు పంటల కోసం సోలార్ పంప్ సెట్ లను ఉచితంగా అందించాలి. తద్వారా వారిని సోలార్ విద్యుత్ వైపు ప్రోత్సహించాలి. కొండారెడ్డి పల్లెను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకోవాలి. సోలార్ పంప్ సెట్ ల ద్వారా వచ్చే మిగులు విద్యుత్ పై రైతుకు ఆదాయం వచ్చేలా ప్లాన్ చేయండి. వంటగ్యాస్ బదులుగా సోలార్ సిలిండర్ విధానాన్ని ప్రోత్సహించడంపై అధికారులు ఫోకస్ చేయాలి. మహిళా సంఘాలకు

7లో..

## ప్రధాని సింగపూర్ పర్యటన

### - స్వాగత కార్యక్రమంలో ఢోల్ వాయించిన మోదీ



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** బ్రూనై పర్యటన తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ సింగపూర్ చేరుకున్నారు. ఆరేళ్ల తర్వాత ప్రధాని మోదీ సింగపూర్లో పర్యటించనున్నారు. చాంగి విమానాశ్రయంలో ప్రధాని మోదీకి ఎన్నారైలు, సింగపూర్ అధికారులు ఘనస్వాగతం పలికారు. ఈ సమయంలో ప్రధాని మోదీకి సింగపూర్‌లో ఓ మహిళ మోదీకి రాఖీ కట్టి స్వాగతం పలికారు. మహారాష్ట్ర ట్యూన్‌లో ప్రధాని ఢోలును వాయించారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ప్రధాని మోదీని చూసేందుకు ఆయనతో కరచాలనం చేసేందుకు భారతీయ కమ్యూనిటీ ప్రజలు భారీగా తరలివచ్చారు.

7లో..

## కేసీఆర్ కనబడుటలేదు

### - సిటీలో పోస్టర్ల కలకలం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం 'కేసీఆర్ కనబడుట లేదు' అంటూ హైదరాబాద్ నగరంలో పలు పోస్టర్లు వెలిశాయి. తెలంగాణ రాష్ట్రంలో రెండుసార్లు అధికారం ఇచ్చిన ప్రజలు వరదల్లో కష్టాలు పడుతుంటే ప్రతిపక్ష నేత కేసీఆర్ పత్తా లేదు అంటూ సదరు పోస్టర్లలో పేర్కొన్నారు. అయితే, ఈ పోస్టర్లు ఎవరు ఏర్పాటు చేశారనేది మాత్రం తెలియరాలేదు. తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే. గత రెండు మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీభత్సం

7లో..

## వరదలకు చంద్రబాబే కారణం

### - జగన్ తాజా అల్టిమేటం



**విజయవాడ (ప్రశ్న న్యూస్)** విజయవాడ వరదలకు ముఖ్యమంత్రి చంద్రబాబే కారణమని మాజీ సీఎం జగన్ ఆరోపించారు. ముందుగా వర్షాలపై హెచ్చరికలు ఉన్నా సమీక్షలు చేయకుండా..యంత్రాంగాన్ని అప్రమత్తం చేయకుండా ఆయన నిర్లక్ష్యం చేసారని విమర్శించారు. తన ఇంట్లోకి నీరు రావటంతోనే కలెక్టరేట్ లో బస చేసి ప్రజల కోసం ఉన్నట్లుగా వ్యవహరిస్తున్నారని చెప్పుకొచ్చారు. ప్రజలకు

7లో..

## విజయవాడకు బుడమేరే ప్రధాన సమస్య

### - 100పైగా ఫైర్ ఇంజన్లు, 2100 సిబ్బందితో బురద తొలగింపు

**విజయవాడ (ప్రశ్న న్యూస్)** వరద బాధితులందరికీ న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. నేడు ఉదయానికి వరద పూర్తిగా తగ్గిపోతుందని చెప్పారు. వైసీపీ నేతలు తప్పులు చేసి తమ పైన ఎదురుదాడి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అమరావతి మునిగిపోయిందనే తప్పుడు ప్రచారం సరికాదన్నారు. తమ ఇంటికి నీళ్లు వచ్చాయని విమర్శలు చేస్తున్నారని అన్ని చోట్ల వచ్చినట్లే తమ ఇంటికి నీళ్లు వచ్చాయి, వెళ్లాయని చంద్రబాబు చెప్పుకొచ్చారు.

**మా ఇంట్లో నీరు వచ్చి వెళ్లింది**

విజయవాడలో సహాయక చర్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. 7 లక్షలమందికి సరఫరా చేసినప్పుడు చిన్న చిన్న ఇబ్బందులు వస్తాయన్నారు. ఇలాంటి విపత్తును తన జీవితంలో ఎప్పుడూ చూడలేదని వివరించారు. వరద ప్రాంతాల్లో బోట్లకు ఎవరూ డబ్బులు

7లో..



## హైడ్రా నెక్ట్స్ టార్గెట్ ఫిక్స్.?

### - మల్లారెడ్డి అడ్డాలో అక్రమ కట్టడాలు
### - పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ ఏజెన్సీ - హైడ్రా. ఈ పేరు వినగానే ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో అక్రమ

7లో..

## సిరిసిల్లలో పవర్ లూం క్లస్టర్‌ను మంజూరు చేయండి

### - కేంద్రాన్ని కోరిన బండి సంజయ్



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) సిరిసిల్లలో పవర్ లూం క్లస్టర్ ఏర్పాటు చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కేంద్రాన్ని కోరారు. ఈ మేరకు ఢిల్లీలో కేంద్ర జౌళిశాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ ను బుధవారం నాడు బండి సంజయ్ కలిశారు. పవర్ లూం క్లస్టర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని గిరిరాజ్ సింగ్ ను బండి సంజయ్ కోరుతూ వినతిపత్రం అందజేశారు. నేషనల్ హ్యాండ్లూం డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నేతన్నలు కొనుగోలు చేసేందుకు అవసరమైన ముడిసరుకు డిపో(యార్న్ డిపో)ను ఏర్పాటు చేయాలని రిక్వెస్ట్ చేశారు. ఫ్యాషన్ పెరిగిపోయి, సంప్రదాయ ఉత్పత్తులకు పోటీ పెరిగిపోయిందని, దాంతోపాటు ముడిసరుకు ధరలు పెరగడంతో ఉత్పత్తుల ధర

7లో..

## ములుగు అడవిలో విధ్వంసం

### - నేలకొరిగిన 50 వేల చెట్లు
### - సమ్మక్క-సారక్కల దయతో తప్పిన ముప్పు



**ములుగు (ప్రశ్న న్యూస్)** ములుగు జిల్లా ఏటూరు నాగరం ఫారెస్ట్‌లో బలమైన ఈదురు గాలులు విధ్వంసం సృష్టించాయి. 'టోర్నడో' తరహా బలమైన గాలులతో దాదాపు 150 హెక్టార్ల విస్తీర్ణంలోన చెట్లు నేలకొరిగాయి.

7లో..

## హైడ్రా పేరుతో బెదిరిస్తే జైలుకే

### - హైడ్రా పేరుతో అక్రమ వసూళ్లు
### - ఇల్లు కూల్చకుంటా చూస్తామంటూ డబ్బులు డిమాండ్
### - కమిషనర్ రంగనాథ్ స్ట్రాంగ్ వార్నింగ్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో చెరువులు, కుంటలు, నాలాలు ఆక్రమించి ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో నిర్మించిన అక్రమ కట్టడాలను హైడ్రా కూల్చివేస్తున్న సంగతి తెలిసిందే. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఎలాంటి ఒత్తిళ్లకు లోను కాకుండా కూల్చివేతలు చేపడుతున్నారు. ఇదే అదనుగా కొందరు కేటుగాళ్లు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. తాజాగా అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ ప్రాజెక్ట్ నిర్మిస్తున్న బిల్డర్‌ను హైడ్రా పేరిట బెదిరింపులకు పాల్పడ్డారు. డాక్టర్ బండ్ల విప్లవ సిన్హా అనే వ్యక్తి సోషల్ యాక్టివిస్ట్, సోషల్ వర్కర్ అని బోర్డు పెట్టుకొని నిర్మాణం పనులు చూడడానికి వస్తున్న కస్టమర్లకు అసత్య ప్రచారం చేస్తున్నారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో మంచి పరిచయం ఉందని చెప్పి ఆయనతో కలిసి దిగిన ఫోటోలు చూపించి బెదిరింపులకు పాల్పడుతున్నారు. రంగనాథ్ తనకు బాగా దగ్గరని అమీన్‌పూర్‌లో ఎలాంటి విషయమైనా తననే అడుగుతారని బిల్డర్‌ను డబ్బులు డిమాండ్ చేశాడు. మీ నిర్మాణం జోలికి రావద్దనుకుంటే రూ. 20 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. లేదంటే హైడ్రాకు ఫిర్యాదు చేయటంతో పాటు అక్రమ కట్టడాలపై మీడియాలో వార్తలు రాయిస్తానని బెదిరించాడు. దీంతో బిల్డర్ పోలీసులను ఆశ్రయించగా

7లో..

## సీఎం రేవంత్ రెడ్డికి హరీష్ రావు లేఖ

### - వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో వేల మంది పార్ట్ టైమ్ టీచర్లు, లెక్చరర్లు, డీఈవోలను విధుల నుంచి తప్పించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీష్ రావు బహిరంగ లేఖ రాశారు. సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో ప్రభుత్వం తొలగించిన సిబ్బందిని మళ్లీ నియమించాలని, దాంతో పాటు పెండింగ్ జీతాలను చెల్లించాలని సీఎం రేవంత్ రెడ్డిని హరీష్ రావు

7లో..

## జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆమ్రపాలికి హైకోర్టు నోటీసులు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ - జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆమ్రపాలికి షాక్ తగిలింది. తెలంగాణ హైకోర్టు ఆమ్రపాలికి బుధవారం నోటీసులు జారీ చేసింది. జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆమ్రపాలితోపాటు తెలంగాణ భూగర్భ గనులు, పర్యావరణ శాఖల ముఖ్యకార్యదర్శులకు కూడా ధర్మాసనం నోటీసులు పంపించింది. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని నివాస ప్రాంతాల్లో బండ రాళ్లను

7లో..

# వరద నష్టాన్ని ప్రకటించిన ప్రభుత్వం

## - 32మంది మృతి, లక్షల ఎకరాల్లోల పంటనష్టం



అమరావతి

(ప్రశ్న న్యూస్) ఏపీలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల జరిగిన నష్టాన్ని ప్రభుత్వం ప్రకటించింది. వర్షాలు, వరదల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 32మంది మరణించారని ప్రభుత్వం తెలిపింది. ఒక్క ఎన్టీఆర్ జిల్లాలోనే 24మంది, గుంటూరు జిల్లాలో ఏడుగురు, పల్నాడు జిల్లాలో ఒకరు మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. 1,69,370 ఎకరాల్లో వివిధ పంటలు, 18,424 ఎకరాల్లో ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయని అధికారులు వెల్లడించారు. 2.34 లక్షల మంది రైతులు నష్టపోయినట్లు అధికారులు తెలిపారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా 60 వేల కోళ్లు, 222 పశువులు చనిపోయినట్లు ప్రకటించారు. వరదల కారణంగా 22 సబ్ స్టేషన్లు దెబ్బతిన్నాయని, 3,312 కిలోమీటర్ల మేర రోడ్లు దెబ్బతిన్నాయని తెలిపారు. 78 చెరువులు, కాలువలకు గండ్లు పడ్డాయని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు, వరదల కారణంగా 6,44,536 మంది నష్టపోయారని తెలిపారు. 193 సహాయ శిబిరాల్లో 42,707 మంది తలదాచుకుంటున్నారని అధికారులు తెలిపారు. 50 ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగాయని, వరద బాధితుల సహాయార్థం ఆరు హెలికాప్టర్లు పనిచేస్తున్నాయని ప్రకటించారు. 228 బోట్లు రెస్క్యూ ఆపరేషన్‌లో ఉన్నాయని తెలిపారు. 317 గజాల ఈతగాళ్లను రంగంలోకి దింపినట్లు ప్రభుత్వం తెలిపింది.



### - తగ్గుతున్న వరద

ప్రకాశం బ్యారేజీ వద్ద వరద ఉధృతి క్రమక్రమంగా తగ్గుతోంది. ప్రస్తుతం బ్యారేజీకి 4,17,694 క్యూసెక్కుల వరద నీరు వస్తోంది. 70 గేట్ల ద్వారా నీటిని దిగువకు వదులుతున్నట్లు అధికారులు తెలిపారు. కాల్వలకు 500 క్యూసెక్కుల వరద నీటిని విడుదల చేస్తున్నారు. మరో నాలుగు రోజుల్లో బ్యారేజీకి 148 టీఎంసీల వరద నీరు వచ్చే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. రేపటికి మళ్లీ ప్రకాశం బ్యారేజీకి 5.37 లక్షల క్యూసెక్కుల వరద నీరు వస్తుందని జలవనరుల శాఖ అంచనా వేసింది. ఆ తర్వాత క్రమంగా తగ్గే అవకాశం ఉందని, సెప్టెంబర్ 8 నాటికి 3 లక్షల క్యూసెక్కులకు వరద తగ్గే అవకాశం ఉందని తెలిపారు.

### - బెజవాడకు దెబ్బ మీద దెబ్బ

మూడు నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు విజయవాడ చిగురుటాకులా వణికిపోతుంది. వరద ఉధృతి తగ్గినప్పటికీ విజయవాడ నగరం ఇంకా ముంపు ప్రమాదంలోనే ఉంది. నాలుగు రోజులుగా వరద నీటితో నగర ప్రజలు అల్లాడుతున్నారు. జల దిగ్బంధంలో వేలాది మంది ప్రజలు చిక్కుకుపోయారు. నాలుగు రోజులు గడిచినా వరద బాధితుల ఆకలి కేకలు వినిపిస్తూనే ఉన్నాయి. హెలికాప్టర్లు, డ్రోన్లు వినియోగిస్తున్నప్పటికీ ఇప్పటికీ చాలా మందికి ఆహారం, మంచినీరు లభించడం లేదు. వరద బాధితులను రక్షించేందుకు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. ఆహారం, మంచినీరు పెద్ద ఎత్తున అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. విజయవాడలో సహాయక చర్యలు కొనసాగుతున్నప్పటికీ పలు కాలనీల్లో అత్యంత దారుణమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. కృష్ణా జిల్లాల్లో ఇవాళ కూడా పాఠశాలలకు అధికారులు సెలవు ప్రకటించారు. ఎన్టీఆర్ జిల్లాలో వరద ప్రభావం ఇంకా తగ్గనందున రేపు కూడా విద్యా సంస్థలకు సెలవు ప్రకటిస్తున్నట్లుగా జిల్లా కలెక్టర్ తెలిపారు. వరదల కారణంగా చాలా స్కూళ్లను పునరావాస కేంద్రాలుగా మార్చినట్లు తెలిపారు.

### - మరో అల్ప పీడనం

వర్షాలు కొద్దికొద్దిగా తగ్గుతున్న తరుణంలో వాతావరణ శాఖ కీలక ప్రకటన చేసింది. ఏపీకి మళ్లీ వర్ష సూచన చేసింది. పశ్చిమ మధ్య, వాయువ్య బంగాళాఖాతంలో సెప్టెంబర్ 5న మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని విశాఖ వాతావరణ కేంద్రం ప్రకటించింది. రుతుపవనాల ద్రోణి ప్రభావంతో కోస్తాలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. దీని ప్రభావంతో పలుచోట్ల భారీ వర్షాలు కురుస్తాయని, కృష్ణా, గుంటూరులో భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించారు. ఈ రెండు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు.

# వాసవి వారోత్సవాలలో మూడవరోజు కపుల్స్ క్లబ్ సేవలు



నల్గొండ (ప్రశ్న న్యూస్) వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఫౌండర్ కల్వకుంట్ల చంద్ర సేన గుప్తా గారి 105 వ జయంతి సందర్భంగా వాసవి వారోత్సవాలలో భాగంగా 3వ రోజైన సెప్టెంబర్ మూడో తారీకు వాసవి కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో తాటికల్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వి 104%ఘ% రీజియన్ చైర్మన్ దేవరశెట్టి సత్యనారాయణ, వాసవి కపుల్స్ క్లబ్ అధ్యక్షులు గుండా నరేందర్, కార్యదర్శి వీరవెల్లి రఘునాథ్, సభ్యులు మీలా సత్యనారాయణ, శ్రీకాకోళ్ల వెంకన్న పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది.

# పోగొట్టుకున్న వస్తువులు అందించిన ఆర్టీసీ ఉద్యోగి



గద్వాల్ (ప్రశ్న న్యూస్) గద్వాల్ డిపో పరిధిలో మంగళవారం రోజు ఒక ప్రయాణికుడు విలువైన వస్తువులు మర్చిపోయిన సంఘటన చోటుచేసుకుంది. వివరాలలోకి వెళ్తే గద్వాల డిపో కి చెందిన బస్ నెంబర్ 3434 సర్వీస్ ఐజ గద్వాల్ రూట్ లో ఒక ప్యాసింజరు టెక్స్మో మోటార్కు సంబంధించిన ఐదు వేల విలువైన స్పేర్ పార్ట్స్ బాక్సును బస్సులో మర్చిపోయారు. ఇట్టి వస్తువులనూ గమనించిన కండక్టర్ అనిత డ్యూటీ అనంతరం ఎంతో నిబద్ధతతో పార్సెల్ను గద్వాల డిపో సెక్యూరిటీ సిబ్బందికి అప్ప చెప్పడం జరిగినది. తదుపరి మరుసటి రోజు అట్టి విలువైన వస్తువులు డిపో క్లర్క్ వెంకటయ్య, సెక్యూరిటీ గార్డ్ శ్రీజ కండక్టర్ అనిత సమక్షంలో పార్సల్ను మర్చిపోయిన వ్యక్తికి సదరు ధ్రువీకరణ ద్వారా అందజేయడం జరిగినది. ఎంతో బాధ్యతతో ప్యాసింజర్ మర్చిపోయిన విలువైన పార్సెల్ను తిరిగి ఇవ్వడం వలన ప్యాసింజర్ కండక్టరు, డ్రైవర్ కు కృతజ్ఞతలు తెలిపారు. డిపో సిబ్బంది బస్సు డ్రైవర్, కండక్టర్ కు అభినందనలు తెలియజేశారు.

# వైసీపీకి దిమ్మతిరిగిపోయే కౌంటర్ ఇచ్చిన పవన్ కల్యాణ్

## - నీతులు చెబుతున్నారా అంటూ ఫైర్

అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ లో విపత్తు సమయంలో వైసీపీ నాయకులు ఇంట్లో కూర్చుని చిల్లర రాజకీయం చేస్తున్నారని, ప్రజల సమస్యలు పరిష్కరించడానికి వరద బాధిత ప్రాంతాల్లో తనతో పాటు పర్యటించాలని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వైసీపీ నాయకులకు సూచించారు. బుధవారం అమరావతిలో మీడియాతో మాట్లాడిన డీసీఎం పవన్ కల్యాణ్ వైసీపీ నాయకుల తీరుపై మండిపడ్డారు. బడమేరులో తొంబై శాతం అక్రమణలే విజయవాడకు శాపంగా మారిందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆరోపించారు. ఇలాంటి విపత్తు పరిస్థితుల్లో సీఎం చంద్రబాబు నాయుడు చాలా సమర్థవంతంగా పనిచేస్తున్నారని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. ఈ వయసులో కూడా సీఎం చంద్రబాబు నాయుడు ట్రాక్టర్లు, జేసీబీలల్లో ఎక్కి వరద ప్రాంతాల్లో సంచరించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటున్నారని, ప్రతి ఒక్కరు ఆయన అభినందించాల్సిన అవసరం ఉందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. తాను వరద ప్రభావిత ప్రాంతాలకు వెళ్లడం లేదని వైసీపీ నాయకులు చేస్తున్న ఆరోపణలపై డీసీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. తాను వరద ప్రాంతాలకు వెలితే సహాయక చర్యలకు ఇబ్బంది కలుగుతుందని అధికారులు చెప్పారని, అందుకే తాను ఆ ప్రాంతాలకు వెళ్లలేదని డీసీఎం పవన్ కల్యాణ్ వివరణ ఇచ్చారు. అందుకే తాను ప్రాంతాలకు వెళ్లలేదని పవన్ కల్యాణ్ వివరణ ఇచ్చారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో మీరు పర్యటించి ఆ తర్వాత తనపై విమర్శలు చేయాలని డీసీఎం పవన్ కల్యాణ్ వైసీపీ నాయకుల ఆరోపణలకు కౌంటర్ ఇచ్చారు. వరద బాధిత ప్రాంతాల్లో పర్యటించాలంటే మిమ్మల్ని తన కాన్వాయ్ లో స్వయంగా తానే పిలుచుకొని వెలుతానని, ఆ తర్వాత ఆ ప్రాంతాలు పరిశీలించింది తనకు సలహాలు ఇవ్వాలని పవన్ కల్యాణ్ వైసీపీ నాయకులు సూచించారు. ఆంధ్రప్రదేశ్ లో ఎన్టీఆర్ జిల్లా వరదల కారణంగా ఎక్కువగా దెబ్బతిందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. 24 ఎస్ టీఆర్ఎఫ్ బృందాలు, 26 ఎన్ డీఆర్ఎఫ్ బృందాలు వరద ప్రాంతాల్లోసహాయక చర్యల్లో పాల్గొంటున్నాయని డీసీఎం పవన్ కల్యాణ్ అన్నారు. నేవీ నుండి రెండు హెలికాప్టర్లు, ఎయిర్ ఫోర్స్ నుంచి వచ్చిన నాలుగు హెలికాప్టర్ల ద్వారా వరద బాధిత ప్రాంతాల్లో ఆహారం అందిస్తున్నామని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. వరద బాధిత ప్రాంతాల్లో పంచాయతీరాజ్ శాఖ సిబ్బంది పాల్గొంటున్నారని ,175 బృందాలు విజయవాడ అర్బన్ లోనే పనిచేస్తున్నాయని, వరద ప్రభావం లేని జిల్లాల నుంచి పారిశుద్ధ కార్మికులు వచ్చి వరద సహాయక చర్యల్లో పనిచేస్తున్నాయని పవన్ కల్యాణ్ అన్నారు. ఇంట్లో కూర్చొని ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్న వైసీపీ నాయకులు మొదట ప్రజలకు సహాయం చేసి మా ప్రభుత్వం పైన నిందలు వేస్తే బాగుంటుందని ఆ పార్టీ నాయకులకు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సలహా ఇచ్చారు.



# సరైన పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

## ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆఫ్రిన్



ఏటూరునాగారం(ప్రశ్న న్యూస్) అంగన్వాడీ కేంద్రాలలో లభ్యం అయ్యే పౌష్టికాహార పదార్థాలను సక్రమంగా తీసుకున్నట్లయితే గర్భిణీ స్త్రీలు ఆరోగ్యకరమైన శిశువులకు జన్మనిస్తారని ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆఫ్రిన్ తెలిపారు. మండల కేంద్రంలో బుధవారం తీగల వాయి ఒకటి అంగన్వాడి కేంద్రంలో పోషణ్ అభియాన్ మాసోత్సవాల్లో భాగంగా నిర్వహించిన సమావేశానికి సూపర్వైజర్ పాల్గొని గర్భిణీ స్త్రీలు బాలింతలు కిశోర బాలికలు పిల్ల తల్లులను ఉద్దేశించి మాట్లాడారు. ముందుగా అంగన్వాడి టీచర్ ప్రవేశపెట్టిన పౌష్టికాహార వస్తువులను సూపర్వైజర్ తో పాటు అందరూ తిలకించారు . ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ కొంతమంది ప్రసవం సమయంలో రక్తం సరిగా లేక అనేక ఇబ్బందులకు గురవుతుంటారని అలాంటి సమయాల్లో కొంతమంది శిశువులు కూడా చనిపోవడం జరుగుతుంది అన్నారు. గ్రామాలలో లభ్యమయ్యే అన్ని రకాల ఆకుకూరలు కూరగాయలతో పాటు అంగన్వాడి కేంద్రాలో లభించే పౌష్టికాహార పదార్థాలను విధిగా తినాలి అన్నారు. దీని ద్వారా రక్తహీనత పూర్తిగా తగ్గిపోయి శిశువులకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుంది అన్నారు .చిన్నారులను విధిగా అంగన్వాడి కేంద్రాలకు పంపించాలన్నారు. పౌష్టికాహారాన్ని వారికి అందించడం జరుగుతుందన్నారు. అంగన్వాడి కేంద్రాలతో కిశోర బాలికలు చిన్నారులలో మంచి ఎదుగుదల ఉంటుందన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు వచ్చి వారి సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ లు ఇరుస వద్ల సరోజ, వసంత ,భవాని హెల్పర్ రోజా గర్భిణీ స్త్రీలు పిల్ల తల్లులు కిశోర బాలికలు చిన్నారులు పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి విశ్వ కర్మ పథకాన్ని తెలంగాణ లోని రజకులందరు సద్వినియోగం చేసుకోండి

## మల్లేశ్వరపు రాజేశ్వరి పిలుపు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన అనే పథకము కేంద్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17 2023 తేదీన ప్రవేశ పెట్టింది.కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా గా గల బడుగు బలహీన వర్గాలు జాతుల కు పూర్తిగా వృత్తి మీద ఆధార పడిన వాళ్లకు వారి వృత్తి లో నైపుణ్యత పెంచడానికి మరియు వారికి ఆర్థికంగా సాయం అందించడానికి దేశ జనాభా లో సగానికి పైగా గా జనాభా కు ఉపయోగ పడేవిధంగా అమలులోకి తెచ్చిన పథకము. ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం దేశం లోని వెనుకబడిన తరగతులు 18 కులాల చేతివృత్తుల వారికి 2028 సంవత్సరము వరకు కూడా అవకాశం కల్పించింది.

ఈ పథకం కోసం కేంద్ర ప్రభుత్వం 13,000 కోట్ల రూపాయలు కేటాయించింది రాజేశ్వరి తెలిపారు. ఈ విశ్వకర్మ పథకం లో చేరిన వారికి ప్రత్యేక మైన శిక్షణ ఇచ్చి దానికి గుర్తింపుగా ఒక సర్టిఫికెట్ మరియు గుర్తింపు కార్డు ను అందజేస్తారు. శిక్షణ తరువాత వారికి ఒకటవ దశలో వారికి ఒక (1) లక్ష రూపాయలు రెండవ దశలో వారికి రెండు లక్షల రూపాయలు కేవలం 5 శాతం వడ్డీ తో రుణాలు అందచేస్తారు. 04-09-2024 తేదీన హైదరాబాద్ లో ముఖ్యముగా నిరంతరం వృత్తి మీద ఆధారపడే రజకుల సంభంధించి అవేర్నెస్ ప్రోగ్రాం ఏర్పాటు చేయడమైనది.కానీ ఇప్పటికి కూడా తెలంగాణ లో ఈ పథకము ను ఎక్కువ మంది చేరలేకపోయారు కావున ఇప్పటికైనా తెలంగాణ లో ని ప్రతి రజకుడు ఈ పథకము నందు చేరి లబ్ది పోంది వారి జీవితం లో వెలుగులు నింపుకోవాలని ఈ సమావేశం లో పాల్గొన్న మల్లేశ్వరపు రాజేశ్వరి అక్కక్షించారు. ఈ కార్యక్రమం శ్రీమతి ఎన్ సుమతి అసిస్టెంట్ డైరెక్టర్ ఎం ఎస్ ఎం ఈ వారి అధ్యక్షతన ఎమ్మెస్సార్ ఆఫీస్ నందు జరిగినది.



ఈ కార్యక్రమం నకు కి జిహెచ్ఎంసి జాయింట్ కలెక్టర్, బ్యాంకర్స్, బీసీ వెల్ఫేర్ ఆఫీసు మరియు ఇందుకు సంబంధించి అనేకమంది అధికారులు హాజరయ్యారు. శ్రీమతి ఈ కార్యక్రమం నందు మల్లేశ్వరపు రాజేశ్వరి రాష్ట్ర బిజెపి ఓబీసీ రజక సెల్ కన్వీనర్, రాష్ట్ర కో కన్వీనర్ అల్లంపల్లి సర్వీస్ గార, తెలంగాణ రజక అభివృద్ధి సంస్థ గ్రేటర్ హైదరాబాద్ చైర్మన్ మా ఊరపు నరసింహ గారు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపల్లి రాజశేఖర్, గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి బండిరాల చంద్రమోహన్, ఖజానా దొభీఘాట్ చైర్మన్ ఆందోల్ సాయి సత్యనారాయణ మొదలగు వారు పాల్గొన్నారు.

# టీపీటీఎఫ్ మంగపేట మండల కమిటీ ఎన్నిక





మంగపేట(ప్రశ్న న్యూస్) తెలంగాణ ప్రోగ్రెస్సివ్ టీచర్స్ ఫెడరేషన్ మంగపేట నూతన మండల కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా లావుడియా రమేష్, అజ్మీర రఘును నియమించినట్టు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె నాగరాజు ఒక ప్రకటనలో తెలియజేసారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో పాల్గొన్న అయన మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మండలంలో సంఘం బలోపేతానికి కృషి చెయ్యాలి అన్నారు. అదే విధంగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ విద్యారంగఅభివృద్ధికి పాటు పడాలి అన్నారు. రాష్ట్ర కమిటీ విధించిన గడువులోపల సభ్యత్వ నమోదు కార్యక్రమం పూర్తి చెయ్యాలి అన్నారు.సంఘాలకు అతీతంగా ఉపాధ్యాయుల సమస్యలపట్ల స్పందించాలన్నారు.ఉపాధ్యాయుల సమస్యలతో పాటు, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కూడ కృషి చెయ్యాలి అన్నారు.ఈ సందర్బంగా నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లావుడ్యా రమేష్, అజ్మీర రఘు మాట్లాడుతూ మా ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షుడు హోట్కార్ సమ్మయ్యకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అన్నారు. జిల్లా కమిటీ సహకారంతో మండలంలో సంఘం బలోపేతానికి కృషిచేస్తాము అన్నారు.

# పాలిటెక్నిక్ కళాశాలలో రెండు గంటల పాటు ఎమ్మెల్యే శ్రీ గణేష్

- ఇంజనీరింగ్ కళాశాల తీసుకురావడం నా బాధ్యత
- పాలిటెక్నిక్ కళాశాలకు రాష్ట్రంలోనే మంచి గుర్తింపు ఉంది
- 50ఏళ్లుగా లక్షలాది మంది విద్యార్థులకు విద్యనందించింది
- అసాంఘిక శక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలి
- అధ్యాపకులు కృషి అమోఘం
- సమస్యల పరిష్కారానికి వెనువెంటనే ఆదేశాలు
- రెండు గంటలపాటు కళాశాలలోనే ఎమ్మెల్యే
- విద్యార్థులతో కలసి భోజనం




సికింద్రాబాద్ (ప్రశ్న న్యూస్) అత్యధిక నిధులు తీసుకు వచ్చి పాలిటెక్నిక్ కళాశాలను ఆదర్శ కళాశాలగా తీర్చి దిద్దుతానని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ తెలిపారు. మారేడ్ పల్లిలోని పాలి టెక్నిక్ కళాశాలను ఎమ్మెల్యే శ్రీ గణేష్ బుధవారం సందర్శించారు. కళాశాలలోని అన్ని విభాగాలను, హాస్టల్ ను పరిశీలించారు. అనేక సమస్యలను ప్రిన్స్ పాల్, అధ్యాపకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు రాగా అక్కడి నుండే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి యుద్ద ప్రాతిపాదికన సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. కొంతమంది కళాశాల ఆవరణలో ప్రవేశించి అసాంఘిక కార్యకలాపాలకు పాలడుతున్నారని, రోడ్ల పరిస్తితి బాగా లేదని, మూత్రశాలలు సరి పోయేటన్ని లేవని, నీటి సమస్య కూడా ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. వెంటనే తుకారాంగేట్ ఇన్ స్పెక్టర్ శంకర్ నాయక్ కు ఫోన్ చేసి అమ్మాయిలు చదువుకుంటున్న కళాశాల, హాస్టల్ ప్రాంగణంలోకి ఇతరులు ఎవరూ రాకుండా చూడాలని, నిరంతరం పెట్రోలింగ్ ఏర్పాటు చేయడంతో పాటు, అసాంఘిక శక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. జలమండలి అధికారులకు ఫోన్ చేసి నీటి సరఫరా పెంచడంతో పాటు మూడు బోర్లను వేయడానికి అవసరమైన ప్రతిపాదనలను సిద్దం చేయాలని, డ్రైనేజీ సమస్య లేకుండా చూడాలని ఆదేశించారు. జీహెచ్ఎంసీ అధికారులకు ఫోన్ చేసి కళాశాల అధికారులతో కలిసి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కళాశాల ముందు ఉన్న ప్రధాన రహదారి పైన స్పీడ్ బ్రేకర్ లేకపోవడంతో విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు రోడ్ ప్రమాదంలో రెండు కాళ్లు కూడా విరిగి పోయాయని ఇది చాలా బాధాకరమని పేర్కొన్నారు. ప్రమాదాలు జరుగకుండా తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. దాదాపు రెండు గంటలు అక్కడే గడిపిన శ్రీ గణేష్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. భోజనం నాణ్యత పైన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీ గణేష్ మాట్లాడుతూ 18వందల మంది విద్యార్థులకు వృత్తి, విద్యా నైపుణ్య శిక్షణ అందిస్తున్న పాలిటెక్నిక్ కలశాల మారేడ్ పల్లిలో నియోజక వర్గంలో ఉండడం మా అదృష్టమని చెప్పారు. అధ్యాపకులు, హెచ్ఓడీ లు, సిబ్బంది విద్యార్థులకు మంచి విద్యను, సదుపాయాలను అందించడం కోసం చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. ముఖ్యమంత్రితో మాట్లాడి పేద ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కళాశాల ప్రాంగణంలోనే ఇంజనీరింగ్ కళాశాలను తీసుకు వస్తానని హామీనిచ్చారు.

# టీచర్లందరికీ

## ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

**మండల విద్యాశాఖ అధికారిణి శైలజా**

**మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్**





ఓజిలి( ప్రశ్న న్యూస్) ఉపాధ్యాయదినోత్సవం సందర్భంగా ఓజిలి మండలంలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు మండల విద్యాశాఖ అధికారిణి శైలజా, మండల విద్యాశాఖ అధికారి ( 2)చంద్రశేఖర్ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్ తరాలను సమున్నతంగా తీర్చిదిద్దడంలో టీచర్లు నిర్వర్తిస్తున్న పాత్ర ప్రశంసనీయమైనదన్నారు. తల్లిదండ్రులు జన్మనిస్తే గురువు విజ్ఞానాన్ని ప్రసాదించి తీర్చిదిద్దుతాడని అన్నారు. దేశ భవిష్యత్తు, సామాజ నిర్మాణం ఉపాధ్యాయుల చేతిలోనే ఉందని పేర్కొన్నారు.ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువుతోపాటు సంస్కారాన్ని నేర్చి ఉత్తమమైన వ్యక్తులుగా తీర్చిదిద్దుతూ సమాజానికి అందిస్తున్నారని కొనియాడారు. ఉత్తమ సమాజ నిర్మాణం లో ఉపాధ్యాయుల పాత్ర కీలకం అని అన్నారు.తల్లిదండ్రుల తర్వాత పిల్లలను ఎక్కువగా ప్రేమించేది ఉపాధ్యాయులేనని అన్నారు. విద్యార్థులు ఇష్టంగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగినపుడు ఎక్కువగా సంతోషించేది ఉపాధ్యాయులేనని తెలిపారు. ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థి విద్యార్థులకు మంచి బోధన అందించి ఉన్నత శిఖరాలకు చేరేలా కృషి చేయాలని మరెన్నో అవార్డులు పొందాలని వారు ఆకాంక్షించారు.

# కురిసిన వాన.. మురిసిన రైతన్న

## వర్షాలతో అన్నదాతల్లో ఆనందం

## ఊపందుకున్న వ్యవసాయ పనులు



నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) మూడు రోజులుగా మండలంలో కురుస్తున్న వర్షాలకు రైతన్నలలో పంటల సాగుపై ఆశలు చిగురి స్తున్నాయి. నెలరోజుల క్రితం నుంచే భూము లను దుక్కి దున్నుకొని పంటలు సాగు చేసేం దుకు సమాయత్తం చేశారు. అప్పటి నుంచి వర్షం ఎప్పుడు వస్తుందా.? అని ఆకాశం వైపు ఆశగా ఎదురు చూస్తున్నారు. మూడు రోజులుగా చిరుజల్లులు కురుస్తున్నప్పటికీ మంగళవారం రాత్రి వర్షం ఉధృతంగా పడుతుండటంతో ఇక ఏడాది పంటలు సాగు చేసుకునేందుకు రైతన్న లు సిద్ధమవుతున్నారు.కురుస్తున్న వానలు పంటలకు జీవం పోస్తున్నాయి. మొన్నటి వరకు ఆందోళనలో ఉన్న రైతులకు వర్షాలు ఆనందాన్ని కలిగిస్తున్నాయి. వర్షాలతో 'హమ్మయ్యా.. ఈ ఏడాది కరువు త ప్పింది' అంటూ రైతులు మురిసిపోతున్నారు.ఎప్పుడు కూడా వర్షం కోసం ఎదురు చూడలేదు.. ఈసారి కరువు తప్పేటట్టు లేదు'.. అంటూ రైతులు ఆవేదన చెందా రు.ఏకధాటి వర్షాలతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు.వర్షాలు సమద్ధిగా కురవాల్సిన తరుణంలో అందుకు భిన్నంగా వేసవి తలదన్నేలా ఎండలు విరగ్గాశాయి. ఈ నేపథ్యంలో ఎవరూ ఊహించని విధంగా వర్షా లు దంచి కొడుతున్నాయి. దాంతో ఉక్కిరిబిక్కిరైన అన్న దాతలకు ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు ఎంతో ఉపశమనం కలిగించాయి. వర్షభావ పరిస్థితుల్లో భూగర్భ జలాలు అందక రైతులు ఆవేదన పడుతున్న ఆ సమయంలో కురుస్తున్న వర్షాలు రైతుల్లో హర్షాతి రేకాలను వ్యక్తం చేశాయి. కురుస్తున్న వర్షంతో పైర్లు జీవం పోసుకున్నాయి. దీంతో రై తులు సంతోషం వ్యక్తం చేస్తు న్నారు. ప్రకతి కూడా సహకరి స్తుండడం అన్నదాతల ఆనం దానికి అవధులు లేకుండా పో యింది. రైతులు వ్యవసాయ పనుల్లో మునిగితేలుతున్నా రు. ఏదేమైనా నిన్నమొన్నటి వ రకు నెలకొన్న వర్షాభావ పరిస్థి తుల్లో దిగాలు పడ్డ రైతులు విరివిగా వర్షాలు కురుస్తుండడం తో సంబరపడుతున్నారు.

# వర్షాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఓజిలి తహసిల్దార్ పద్మావతి**




ఓజిలి( ప్రశ్న న్యూస్) వర్షాలు కురుస్తున్నందున ఇటు ప్రజలు, అటు అధికారులు అప్రమత్తంగా ఉండాలనిఓజిలి తాసిల్దార్ పద్మావతి సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తుపాన్ నేపథ్యంలో వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఈ వర్షాల వల్ల మండలంలో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు.శిథిలమైన, పాత ఇళ్లలో ఉండవద్దని, చెరువులు, కాలువల్లో స్నానాలకు వెళ్లవద్దని సూచించారు. పిడుగులు పడే అవకాశం ఉన్నందున పశువుల కాపరులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. వైద్యాధికారులు ప్రజారోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ మేరకు ఆమె బుధవారం సంబంధిత రెవెన్యూ సిబ్బంది తో సమీక్ష సమావేశం నిర్వహించారు. వర్షాలు ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని ముందస్తు జాగ్రత్త లు తీసుకోవాలంటూ అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశా రు. ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా అధికారులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. సీజనల్ వ్యాధుల బారిన పడిన ప్రజలకు అవగాహన కల్పించడమే కాకుం డా వ్యాధులకుగురైన వారికి తక్షణ చికిత్స అందేందుకు వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తాగునీరు కలుషితం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మండల, గ్రామ స్థాయి అధికారులు అందరు మండలఅందుబాటులో ఉండాలని, ముందస్తు అనుమతి లేకుండా ఎవరూ కార్యస్థానం విడిచి వెళ్లవద్దని ఆదేశించారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని సూచించారు.

## మత విద్వేషాలను

# రెచ్చగొట్టే వారికి కఠినమైన శిక్ష



జగిత్యాల(ప్రశ్న న్యూస్) జగిత్యాల పట్టణ సీఐ వేణుగోపాల్ మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల్లో (సోషల్ మీడియా) ఎవరైనా మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా వీడియోలను గాని ఫోటోలను గాని, ఇతర ఏ వ్రాతపూర్వకమైన సందేశాలను గాని పోస్ట్ చేసినట్లయితే వారిని వెంటనే గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఇట్టి విషయాన్ని జగిత్యాల పట్టణ పరిసర ప్రాంత ప్రజలుకు గుర్తించాలని పట్టణ సీఐ తెలిపారు.

# ముఖ్యమంత్రి సహాయనిది చెక్కు అందజేత

**- కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్**



కూకట్ పల్లి (ప్రశ్న న్యూస్) కూకట్ పల్లి నియోజక వర్గం ఓల్డ్ బోయిన్ పల్లి నివాసి తహేజీ అనారోగ్యంతో సన్ శైన్ హాస్పిటల్ లో ఈటీవల చికిత్స పొందారు. చికిత్స అనంతరం కూకట్ పల్లి కార్యాలయంలో సంప్రదించగా వారికి ముఖ్యమంత్రి సహాయ నిదికి స్థానిక నాయకులు దరఖాస్తు చేయించారు. ఈ మేరకు వారికి ముఖ్యమంత్రి సహాయ నిది ద్వారా రూ.60 వేలు మంజూరు అయ్యాయి. ఈ సందర్భంగా మంజూరైన చెక్కును కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మరియు బండి రమేష్ కు, గొట్టిముక్కల వెంకటేశ్వరరావుకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అద్యక్షులు నాగిరెడ్డి, శ్రీకాంత్ పటేల్ , శివా చౌదరి, బచ్చుమల్లి , అరుణ్, అస్లాం, రజిత, సంధ్య, జోజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం అభినందనీయం

**- కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్**



కూకట్ పల్లి(ప్రశ్న న్యూస్) కూకట్ పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని వరద ముంపు బాధితులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. నగరంలో గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నియోజకవర్గ పరిధిలోని అల్లాపూర్ డివిజన్ సఫ్దర్ నగర్ ప్రాంతం నీటి మంపుకు గురైందని, అప్పటినుండి పరిసర కాలనీలన్నీ నీటిలోనే ఉన్నారని తెలిపారు. ఈ మేరకు డివిజన్ ప్రజలకు అంటు వ్యాధులు ప్రబలే ప్రమాదం పొంచి ఉన్న నేపథ్యంలో బుధవారం బ్లిస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అల్లాపూర్ డివిజన్ పరిధిలోని బాధితులకు పలు పరీక్షలు నిర్వహించి చికిత్సలు చేశారని, అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఉదయం నుండి సాయంత్రం వరకు కొనసాగిన ఈ శిబిరంలో వందల మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ వరద బాధితులకు పార్టీ ప్రభుత్వం తరపున అవసరమైన సహాయ సహకారాలు కొనసాగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, విట్టల్ రెడ్డి, నరసింహ, మస్తాన్ రెడ్డి, నయుముద్దీన్, మొయిజుద్దీన్, శివ చౌదరి, బచ్చుమల్లి సంధ్యా తదితరులు పాల్గొన్నారు

# వేలూరుపాడు ముంపు ప్రభావిత ప్రాంతంలో ఎమ్మెల్యే పర్యటన



పోలవరం (ప్రశ్న న్యూస్) వెలేరుపాడు మండలం ముంపు ప్రభావిత ప్రాంతాలను పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పర్యటించారు ఈ కార్యక్రమంలో కట్కూరు కోయిదా పంచాయతీలలో పేరంటాలపల్లి టేకుపల్లి గ్రామాల్లో లాంచి ప్రయాణం ద్వారా నేరుగా ముంపు గ్రామాలను సందర్శించారుబియ్యం, కందిపప్పు పంచదార ఉల్లిపాయలుబంగాళాదుంపలు, మంచినూనె నిత్యావసర సరుకులను ప్రజలకు సరఫరా చెయ్యడం జరిగింది ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వం నడుస్తుందని, ప్రజలెవ్వరు భయభ్రాంతులకు గురవ్వొద్దని మీకు అండగా మేము ఉంటాము అని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవి కుమార్ టి డి డి డబ్ల్యు ఏ ఎం రాము అద్దయ్య ఆర్ ఏ జే యు డి ఎల్ పి ఓ హస్మాతుళ్ళ, ఎం పి డి ఓ ఎమ్మార్వో డివి చెల్లన్నదొర ఈ ఓ పి ఆర్ ఆర్ డి సి, సెక్రటరీ మండల జనసేన అధ్యక్షులు గణేసుల ఆదినారాయణ కూటమి నాయకులు పాల్గొన్నారు

# నిరుదలకు నిత్యవసరాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కృష్ణారావు



కూకట్ పల్లి(ప్రశ్న న్యూస్) కూకట్ పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్, రాజు కాలనీ కమ్యూనిటీ హాల్ లో తెలంగాణ సీనియర్ సిటిజన్స్ కాన్ఫెడరేషన్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన నిత్యావసర సరుకులు పంపిణి కార్యక్రమంలో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో కలసి, బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి పాల్గొని సీనియర్ సిటిజన్ వారికీ తన చేతుల మీదుగా పంపిణి చేసారు. అదేవిధంగా చరబండ రాజు కాలనీ లో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ స్కూల్ భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ భవన నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయమని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు ఆవుల రవీందర్ రెడ్డి, జూపల్లి సత్యనారాయణ, రామచంద్రయ్య తదితరులు పాల్గున్నారు.

# పార్ట్ టైం సిబ్బందిని రెనూవల్ చేసినందుకు హర్షం

**- తెలంగాణ ప్రభుత్వ లెక్చరర్స్ అసోసియేషన్ (టి.జి.ఎల్.ఎ)ఎన్ జెడ్ బి**



ధర్పల్లి (ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా కాంట్రాక్ట్,అతిథి,పార్ట్ టైమ్ సిబ్బందిని రెనూవల్ చేస్తు జిఒ విడుదల చేసినందుకు తెలంగాణ ప్రభుత్వ లెక్చరర్స్ అసోసియేషన్ తరపున నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు మామిడి విట్టల్ ప్రభుత్వానికీ ప్రత్యేక దన్యవాదాలు తెలియజేసారు. అదేవిదముగా ఇదివరకు రెగ్యులర్ కాని కాంట్రాక్ట్ జనరల్ ,వృత్తిపరమైన లెక్చరర్లను రెగ్యులర్ చేయలని ప్రభుత్వాన్ని విన్నవించుకుంటిమని ఈసందర్భంగా తెలియజేసారు.

# తెలంగాణ విద్యుత్ సౌధ వద్ద బీసీ, ఓసి ఉద్యోగుల మహాధర్నా

## - తెలంగాణ విద్యుత్తు సంఘాల నాయకులు





కూకట్ పల్లి(ప్రశ్న న్యూస్) విద్యుత్ ఉద్యోగుల పదోన్నతులపై న్యాయవిచారణ చేయాలని తెలంగాణ విద్యుత్ బీసీ, ఓసి ఉద్యోగుల మహాధర్నా 4న బుధవారం విద్యుత్ సౌధ, ఖైరతాబాద్ హైదరాబాద్. తెలంగాణ విద్యుత్ సంస్థలైన ట్రాన్స్కో జెన్కో ఎస్పీడీసీఎల్ ఎన్పీడీసీఎల్ సంస్థల్లో పనిచేస్తున్న వేలాది మంది బీసీ, ఓసి ఉద్యోగులు విద్యుత్ సౌద ముందు మహాధర్నా నిర్వహించారు. విద్యుత్ సంస్థల్లో బీసీ, ఓసి ఉద్యోగులకు నష్టం కలిగించే విధంగా ప్రభుత్వ ఆదేశాలను, సుప్రీంకోర్టు, హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయకుండా గత కొన్ని సంవత్సరాలుగా కండిషన్ల పేరుతో పదోన్నతులు కల్పిస్తున్నారని, యాజమాన్యాల తీరును వ్యతిరేకిస్తూ విద్యుత్ సంస్థల్లో 35 వేలకు పైగా పనిచేస్తున్న బీసీ, ఓసి ఉద్యోగులకు సత్వరం న్యాయం చేయాలని, యాజమాన్యాలను, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినప్పటికీ న్యాయం జరగలేదని తెలిపారు. అందుకు నిరసనగా భవిష్యత్తు కార్యాచరణలో భాగంగా విద్యుత్ సౌదా ముందు మహాధర్నా నిర్వహించాల్సిన అవసరం ఏర్పడిందని మహాధర్నా చేపట్ట బోతున్నట్టు యాజమాన్యాలకు, ప్రభుత్వానికి తెలిపినా యాజమాన్యాలు సుమారుగా 3830 మందికి ఉద్యోగులకు మరో కొత్త కండిషన్లతో పదోన్నతులు కల్పించి కొత్త విధానానికి తెరలేపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలోని యాజమాన్యాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఉద్యోగులకు సంబంధించిన విభజనకు సంబంధించిన సుప్రీంకోర్టులో ధిక్కరణ కేసు ముగించుకునే భాగంగా ఆగమేఘాలపై నవంబర్ 2022లో సుమారుగా 1600 మందికి కండిషన్ల పేరు మీద పదోన్నతులు కల్పించి ఇచ్చిన పదోన్నతులను ప్రభుత్వ ఉత్తర్వుల, సుప్రీంకోర్టు హైకోర్టు తీర్పుల మేరకు తర్వాత సమీక్షించి నష్టపోయిన బీసీ, ఓసీ ఉద్యోగులకు న్యాయం చేస్తామని తెలిపారు. కానీ, అందుకు విరుద్ధంగా ప్రస్తుత యాజమాన్యాలు పాత కండిషన్లను పక్కనపెట్టి మరో కొత్త కండిషన్లను జోడిస్తూ, అడహాక్ పద్ధతిలో ప్రమోషన్లు కల్పించడం విద్యుత్ సంస్థల్లో చర్చనీయాంశంగా మారిందని, గత యాజమాన్యాలు విధించిన షరతులు ప్రస్తుతం ఉన్నట్లా? లేనట్లా? అనే ప్రశ్న ఉద్యోగుల్లో చర్చగా మారిందని అన్నారు. ప్రస్తుతం కల్పించిన పదోన్నతులు ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ప్రస్తుత సీఎండి రోనాల్డ్ రోస్ సెలవులో ఉన్న సమయంలో పదోన్నతులు కల్పించడం బీసీ, ఓసి ఉద్యోగులకు విస్మయాన్ని కల్పించిందని అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మరియు ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్ ప్రత్యేక చొరవ చూపి విద్యుత్ సంస్థల్లో అపరిష్కృతంగా ఉన్న క్రింది అంశాలను వెంటనే పరిష్కరించాలని మహా ధర్నా డిమాండ్ చేస్తుందని, లేని పక్షంలో విద్యుత్ సంస్థల్లో పని చేస్తున్న బీసీ, ఓసి ఉద్యోగులు సమ్మె చేయడానికి వెనుకాడే పరిస్థితి లేదని మహాసభ ముక్తకంఠంతో నినదించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పాల్గొనడం జరిగింది, కార్యక్రమంలో ఐక్య కార్యాచరణ సమితి చైర్మన్ కోడెపాక కుమార స్వామి, కో చైర్మన్ ఆర్. సుధాకర్ రెడ్డి, కన్వీనర్ మొత్యం వెంకన్న గౌడ్, కో కన్వీనర్ సి భాను ప్రకాష్ ఇతర రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నీలారపు రాజేందర్, సోమయాజులు, ఎం విజయ కుమార్, పి యాదగిరి, మారం శ్రీనివాస్, జీ బ్రహ్మేంద్ర రావు, ఎన్ సదానందం, ఏం అశోక్ కుమార్, సంపత్ రెడ్డి, కొమరవెల్లి రవీందర్, డాక్టర్ చంద్రుడు, ప్రేమ్ కుమార్, ప్రవీణ్ కుమార్, రంగు సత్యనారాయణ, సామల శివాజీ, యజ్ఞప్రసాద్, ఆడెపు శ్రీకాంత్, వెంకటేష్, పిల్లి అశోక్, కిషోర్ ఏ మధు, తదితర నాయకులు వేల సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలకు భూమి కేటాయించాలని ఐటి మంత్రి శ్రీదర్ బాబుకి విజ్ఞాపన పత్రం.



మంథని ( ప్రశ్న న్యూస్) మంథని మున్సిపల్ పరిధిలోని గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల బాలికలు మంథనికి స్వంత భవన నిర్మాణం కోసం భూమి కేటాయించాలని ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీదర్ బాబుకి గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ తొడెంగా శ్రీలత అధ్యాపకులు విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ఈ కళాశాల ఏర్పాటు చేసి ఐదు సంవత్సరాలు పూర్తి కాగా అద్దే భవనంలోనే నడుస్తుందని, అద్దె భవనంలో గదులు సరి పోకపోవడంతో గత సంవత్సరం రెండు గ్రూపులు క్యాన్సిల్ అయినాయాని ప్రస్తుతానికి రెండు గ్రూపులతో కళాశాల నడుస్తుందని శ్రీలత పేర్కొన్నారు. విద్యార్థులకు ఆటస్థలం, భవనానికి కాంపౌండ్ వాల్ లేకపోవడంతో కొన్ని ఇబ్బందులకు గురవుతున్నామని మంత్రికి వివరించారు. గెస్ట్ అధ్యాపకులకు పే స్కేల్ లేక టైం స్కేల్ ఇప్పించాలని కోరారు. అతిథి అధ్యాపకులు రెగ్యులర్ తో సమానంగా డ్యూటీ చేస్తున్నామని ఉద్యోగ భద్రత కల్పించాలని అప్పటివరకు 12 నెలల జీతం ఇప్పించాలని మంత్రి గారికి విన్నవించారు. అనంతరం మంత్రి శ్రీదర్ బాబు ని ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ శ్రీలత, అధ్యాపకులు భూషణవేణి శైలజ, అడేపు అరుణశ్రీ ఇస్లావత్ అనిత ఉన్నారు.

## బీజేపీ ఎస్సీ మోర్చా సికింద్రాబాద్ ఇన్‌ఛార్జ్‌గా దాసి నాగరాజు



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా మహంకాళి సికింద్రాబాద్ జిల్లా ఇన్చార్జ్ గా బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి, కారుణ్య వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ దాసి నాగరాజు నియమించబడ్డారు. ఈ మేరకు బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎంఎల్ఏ కొండేటి శ్రీధర్ బుధవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. డాక్టర్ దాసి నాగరాజు గతంలో సిద్దిపేట జిల్లా ఇన్చార్జిగా, స్కాలర్షిప్ సెల్ కన్వీనర్గా పార్టీలో సేవలందించారు. ప్రస్తుతం ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా కొనసాగుతున్నారు. అంతేకాకుండా కారుణ్య వెల్ఫేర్ సొసైటీ ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండటం పట్ల వారి సేవలకు గుర్తింపుగా జాతీయ అంబేద్కర్ అవార్డు, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అవార్డులు అందుకున్నారు. ఇటీవల వారి యొక్క సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి అంతర్జాతీయ యూనివర్సిటీ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ఈ సందర్భంగా దాసి నాగరాజు ఒక ప్రకటనలో మాట్లాడుతూ తల్లి నాకు జన్మనిస్తే భారతీయ జనతా పార్టీ సమాజంలో నాకు గుర్తింపునిచ్చిందని, బీజేపీ అభివృద్ధి కోసం రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం కోసం తాను చిత్తశుద్ధితో పని చేస్తానని, బిజెపి ఎస్సీ మోర్చా సికింద్రాబాద్ జిల్లా అభివృద్ధి కోసం పని చేస్తానని తెలియజేశారు. తన సేవలను గుర్తించి ఈ బాధ్యత అప్పగించడం పట్ల పార్టీ పెద్దలకు దాసి నాగరాజు కృతజ్ఞతలు తెలియజేశారు.

## క్రాప్ లోన్ రెన్యువల్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలి.

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



మంథని ( ప్రశ్న న్యూస్) పెద్దపల్లి జిల్లాలోని రైతుల ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్ నందు వ్యక్తి పేరు, చిరునామా మార్పులపై బ్యాంకు అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి రుణమాఫీ పొందిన రైతుల క్రాప్ లోన్ రెన్యువల్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని, జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని, రేషన్ కార్డు లేని వారి కుటుంబ సభ్యుల వివరాలకు సర్వే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ సముదాయంలో జిల్లాలోని రుణమాఫీ పొందిన రైతుల క్రాప్ లోన్ రెన్యువల్, ఆయిల్ ఫామ్ సాగు అభివృద్ధి, రేషన్ కార్డులేని వారి వివరాల సెకరణ పై సంబంధిత వ్యవసాయ, బ్యాంక్, ఉద్యానవన శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా రుణమాఫీ పొందిన రైతుల క్రాప్ లోన్ రెన్యువల్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని, రుణమాఫీ కానీ రైతుల ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్ లలో వ్యక్తి పేరు, చిరునామాల మార్పులపై వెంటనే ప్రత్యేక దృష్టి పెట్టాలని సంబంధిత వ్యవసాయ, బ్యాంక్ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.అదేవిధంగా జిల్లావ్యాప్తంగా ఆయిల్ ఫామ్ సాగుకు సంబంధించి 2024-25 సంవత్సరానికి నిర్ణయించిన లక్ష్యాలను వేగవంతంగా పూర్తి చేయాలని, అధికారులు రైతులు సమన్వయంతో పనిచేయాలని, ప్రస్తుతం ఉన్న ఆయిల్ ఫామ్ పంటసాగు వద్ద రైతులతో సమీక్ష నిర్వహించి, వారికి ప్రత్యక్షంగా సాగు విత్తనాలు, పంటకాలం, సాగు విధానం వివరించాలని కలెక్టర్ వ్యవసాయ అధికారులతో అన్నారు. అనంతరం జిల్లాలోని మండల స్థాయి అధికారులతో రేషన్ కార్డులు లేని వారి కుటుంబ సభ్యుల వివరాలకు సర్వే నిర్వహించి, పూర్తి జాబితాను సమర్పించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్ మోహన్ రెడ్డి, ఎల్.డి.ఎం వెంకటేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కారుణ్య వెల్ఫేర్ సొసైటీ ద్వారా నిత్యావసర సరుకుల పంపిణీ



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) కారుణ్య వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం నిజాంపేట్‌లోని సంస్థ కార్యాలయం వద్ద లేబర్ అడ్డా కూలీలకు నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సంస్థ వ్యవస్థాపకులు, బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసి నాగరాజు పాల్గొని కూలీలకు నిత్యావసర వస్తువులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా దాసి నాగరాజు మాట్లాడుతూ వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా రోజువారి కూలీ పనులు చేసుకునే వారి ఇబ్బందులు గుర్తించి సరుకులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బాచుపల్లి బీజేపీ అధ్యక్షులు ప్రసాద్ రాజు, కారుణ్య వెల్ఫేర్ సొసైటీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎం. జోసఫ్, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి సైదులు, ఎస్సీ మోర్చా సీనియర్ నాయకులు రాము, వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### దీనిని జాతీయ విపత్తుగా పరిగణించాలి

### మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు





మంథని ( ప్రశ్న న్యూస్) మంథనిలో ఉదృతంగా ప్రవహిస్తున్న గోదావరినదీ నీటి ప్రవాహాన్ని మంత్రి పరిశీలించారు రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు ప్రజలను అప్రమత్తం చేస్తూ ఎలాంటి ఆస్తి నష్టం, ప్రాణనష్టం జరగకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని అదేశించారు.రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులు అప్రమత్తంగా ఉన్నారని,విపత్తును ఎదుర్కోవడానికి మా ప్రభుత్వ యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. మహారాష్ట్రల కురుస్తున్న భారీ వర్షాలు, మన రాష్ట్రంలోని ప్రాజెక్టులకు వస్తున్న వరదను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ వరద నీటిని అధికారులు దిగువకు వదులుతున్నారని తెలిపారు. మంథని మునిసిపల్ ప్రాంతంలో కాలువలలో మురికినీరును, అక్కడక్కడ చెత్తాచెదారాలను వెంట వెంటనే క్లీన్ చేయాలని మున్సిపల్ సిబ్బంది పనిచేయాలని ఆదేశించారు, గత ఐదు రోజుల నుండి కురుస్తున్న వర్షాల వల్ల దోమల ద్వారా వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రభుత్వ వైద్యాధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ఏ గ్రామంలో విష జ్వరాలు వస్తే ఆ గ్రామాన్ని వెంటనే హెల్త్ క్యాంపు నిర్వహించి వారికి వైద్య సదుపాయం అందించాలని, మంథని నియోజకవర్గంలో ప్రభుత్వాసుపత్రికి వచ్చే ప్రతి వ్యక్తికి మెరుగైన వైద్య సదుపాయాన్ని అంది ఇవ్వాలని జిల్లా వైద్య అధికారులను మంత్రి ఆదేశించారు విపత్తును ఎదుర్కోవడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని,లోతట్టు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం వ్యవసాయ అధికారితో ఫోన్లో మాట్లాడుతూ ఎక్కడైతే పంట నష్టం జరిగిందో అధికారులు వ్యవసాయ క్షేత్రానికి వెళ్లి ఆ రైతులకు ధైర్యం చెప్పి స్పష్టంగా పంట నష్టం ఎంత జరిగిందో చూడాలని అధికారులను మంత్రి ఆదేశించారు ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మట్టి విగ్రహాలనే పూజించాలి



జగిత్యాల(ప్రశ్న న్యూస్) ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయన విగ్రహలతో చెరువులలలు కలుషితం కాకుండా మట్టి వినాయక విగ్రహలను ఉపయోగించి చెరువులను సంరక్షించాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పిలుపునిచ్చారు.బుధవారం కలెక్టరేట్ లో సంబందించిన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి విగ్రహాల పోస్టర్లను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వినాయక చవితి పండగ పురస్కరించుకొని పర్యావరణ పరిరక్షణలో భాగంగా తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ప్రతి సంవత్సరం గణేష్ చతుర్థి సందర్భంగా మట్టి వినాయక విగ్రహలను ఉపయోగించాలని ప్రతి జిల్లాకు పంపిణి చేయడం జరుగుతుందన్నారు. జగిత్యాల జిల్లాకు 2000 మట్టి వినాయక విగ్రహలను పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో. తెలంగాణ కాలుష్యం నియాత్ర మండల తరఫున కనక జ్యోతి, అసిస్టెంట్ సహాయక శాస్త్రవేత్త, కలెక్టరేట్ సూపరెంట్, డి డబ్ల్యూ ఓ నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయం కోసం, ధర్మం కోసం తెగించి పోరాడిన యోదుడు ఉమేష్ చంద్ర

**హైదరాబాద్** న్యాయం కోసం, ధర్మం కోసం, సమాజ శ్రేయస్ కోసం, మన కోసం తెగించి పోరాడిన చదలవాడ ఉమేష్ చంద్ర 25వ వర్ధంతిని నేడు హైదరాబాద్ లోని సంజీవరెడ్డి నగర్ కూడలి యందు గల ఉమేష్ చంద్ర విగ్రహానికి వికారాబాద్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సాయి చౌదరితో పాటు పలువురు ఉన్నతాదికారులు పూలమాలలతో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ సాయి చౌదరి మాట్లాడుతూ నేడు ప్రతి పోలీసు వారిని, వారి సేవలను గుర్తుకు తెచ్చుకుంటూ ఘన నివాళులర్పిస్తారని 1991లో భారత పోలీస్ సేవకు ఎన్నికై జాతీయ పోలీస్ అకాడమిలో శిక్షణ పొంది 1992 నుండి 1994 వరకు వరంగల్లులో ఉప పోలీస్ సూపరింటెండెంట్ గా పనిచేశాడని, జన జాగృతి అనే కార్యక్రమం ప్రారంభించి ప్రజలకు దగ్గరయ్యాడని, 1994 అక్టోబరులో పులివెందులకు బదిలీ కాబడి అచట సంఘ వ్యతిరేక శక్తులను అణచివేసి, సామాన్య ప్రజల అభిమానం చూరగొన్నాడని, ఫిబ్రవరి 1995 లో వరంగల్లు తిరిగివచ్చి ప్రత్యేక విధుల అధికారిగా పనిచేస్తూ, ప్రజలతో మమేకమై పోలీసులపై సంఘంలోగల దురభిప్రాయాలు తొలగించాడని, ఎంతో మంది నక్సలైట్లను పట్టుకొనుటలో సఫలమయ్యాడు అని సాయి చౌదరి తెలిపారు. 1995 జూన్ లో పోలీస్ సూపరింటెండెంట్ గా పదోన్నతి పొంది కడప జిల్లాకు తిరిగి వచ్చాడు అని జూన్ 1997 నుండి ఏప్రిల్ 1998 వరకు కరీంనగర్ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ గా విధులు నిర్వర్తించాడు అని నవంబరు 1998 లో ఉప ఇనస్పెక్టర్ జనరల్ (సంక్షేమం, ఆటలు) గా పదోన్నతి పొందాడు అని సాయి చౌదరి తెలిపారు. ఉమేశ్ చంద్ర మావోయిస్టులపై ఉక్కు పాదం మోపడం వలన ఆయనను వారు టార్గెట్ చేసారు అని సెప్టెంబరు 4, 1999న హైదరాబాదులో కారులో వెళ్తూ ట్రాఫిక్ కూడలి వద్ద ఆగగా నలుగురు నక్సలైట్లు ఆ కారుపై కాల్పులు జరపగా ఆయన అక్కడికక్కడే మృతి చెందారు అని సాయి చౌదరి తెలిపారు.

చదలవాడ ఉమేష్ చంద్రకు నివాళులర్పించిన వారిలో తెలంగాణ డిజిపి జితేంద్ర, అదనపు డీజీపీ అనిల్ కుమార్, ఆంధ్రప్రదేశ్ మాజీ డిజిపి గౌతమ్ సవాంగ్, డీసీపీ విజయ్ కుమార్, ఉమేష్ చంద్ర తల్లిదండ్రులు నయనతార వేణుగోపాల్, వారి కుటుంబ సభ్యులు మరియు పోలీస్ అధికారులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మాన రాజకీయ సన్యాసమేనా

**శ్రీకాకుళం :** మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు వైసీపీకి దూరమేనా? ఆయన పార్టీలో కొనసాగరా? రాజకీయాల నుంచి నిష్క్రమించాలని భావిస్తున్నారా? లేకుంటే మరో పార్టీలో చేరాలనుకుంటున్నారా? ఏపీ పొలిటికల్ సర్కిల్లో ఆసక్తికర చర్చ నడుస్తోంది. పార్టీ ఓటమి నుంచి ఆయన బయటకు కనిపించడం లేదు. ఇంటి నుంచి బయటకు రావడం లేదు. కనీసం ఓటమి పై సమీక్షించలేదు. ఒక్క ప్రకటన చేయడం లేదు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడడం లేదు. నిన్నటికి నిన్న శ్రీకాకుళంలో జరిగిన వైయస్సార్ వర్ధంతి కార్యక్రమానికి కూడా హాజరు కాలేదు. స్థానికంగా ఉన్నా అటువైపుగా చూడడం లేదు. దీంతో ఆయన రాజకీయాలకు గుడ్ బై చెబుతారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. మరోవైపు కుమారుడి కోసం టిడిపిలో చేరతారని కూడా టాక్ నడుస్తోంది. అయితే తప్పనిసరి పరిస్థితుల్లో ఆయన వైసీపీలోకి వెళ్లాల్సి వచ్చిందని.. కానీ అక్కడ ఏమంత కంఫర్ట్ గా లేరన్నది గత కొద్దిరోజులుగా వినిపిస్తున్న మాట. అందుకే ఇప్పుడు పార్టీ పరిస్థితి బాగా లేకపోవడంతో.. తన మనసులో ఉన్న మాటను బయటపెట్టారని.. పార్టీ నుంచి బయటకు వస్తారని ప్రారంభమైంది.ధర్మాన ప్రసాదరావు వైయస్ రాజశేఖర్ రెడ్డికి సమకాలీకుడు. 2003లో పాదయాత్ర చేసిన సమయంలో ధర్మాన ప్రసాదరావు రాజశేఖర్ రెడ్డి కి అత్యంత సన్నిహితుడిగా మారారు. ఆ ఎన్నికల్లో నరసన్నపేట ను వదిలి శ్రీకాకుళం నుంచి పోటీ చేసి గెలిచారు ప్రసాదరావు. ఉమ్మడి రాష్ట్రంలో అత్యంత కీలకమైన రెవెన్యూ శాఖను అప్పగించారు రాజశేఖర్ రెడ్డి. ఆయన బతుకు ఉన్నంతవరకు ఒక వెలుగు వెలిగారు. కానీ జగన్ పుణ్యమా అని ధర్మాన ప్రసాదరావు చరిత్ర మసకబారుతూ వచ్చింది. తప్పనిసరి పరిస్థితుల్లో ఆయన జగన్ వెంట నడవాల్సి వచ్చింది.కాంగ్రెస్ పార్టీని విభేదించారు జగన్. సొంతంగా వైసీపీని ఏర్పాటు చేశారు. దానిని తీవ్రంగా తప్పు పట్టారు ధర్మాన ప్రసాదరావు. అప్పటికే ఆయన మంత్రిగా ఉన్నారు. జగన్ ను టార్గెట్ కూడా చేసుకున్నారు. అయితే రాష్ట్ర విభజన పుణ్యమా అని కాంగ్రెస్ పార్టీ ఏపీలో దారుణంగా నష్టపోయింది. అదే సమయంలో వైసీపీ ఆవిర్భవించింది. అప్పటివరకు జగన్ ను తిట్టిన ధర్మాన అదే పార్టీలోకి వెళ్లాల్సి వచ్చింది. అది రాజకీయంగా కూడా మైనస్ గా మారింది. 2014 ఎన్నికల్లో ధర్మాన ప్రసాదరావు వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసినా ఓటమి తప్పలేదు. పోనీ జగన్ విడిచిపెడతామని భావించినా ప్రత్యామ్నాయం లేదు. దీంతో 2019 ఎన్నికల్లో గెలిస్తే మంత్రి పదవి ఇస్తారని భావించి వైసీపీలో కొనసాగారు ధర్మాన ప్రసాదరావు. 2019 ఎన్నికల్లో జగన్ ప్రభంజనంలో గెలిచారు ధర్మాన ప్రసాదరావు. కానీ ఆయనకు కాకుండా సోదరుడు ధర్మాన కృష్ణ దాస్ ను క్యాబినెట్ లోకి తీసుకున్నారు జగన్. ఈ నిర్ణయం ధర్మానకు మనస్థాపానికి గురిచేసింది. ఏ మంత్రి పదవి కోసం ఎన్ని రోజులు జగన్ వెంట ఉన్నానో.. అదే పదవి దక్కకపోయేసరికి ధర్మానలో ఒక రకమైన అసంతృప్తి కనిపించింది. దీంతో పరిస్థితి చేయి దాటుతుందని భావించిన జగన్ విస్తరణలో ధర్మానకు ఛాన్స్ ఇచ్చారు. కానీ మునుపటిలా స్వేచ్ఛ లేదు. దీంతో అసంతృప్తితోనే మంత్రి పదవిని అనుభవించారు. ఈ ఎన్నికల్లో ఒక సాధారణ సర్పంచ్ చేతిలో ఓడిపోయారు. ఇష్టం లేని వైసీపీలో ఉండలేక.. ప్రత్యామ్నాయం లేక రాజకీయ సన్యాసం దిశగా అడుగులు వేస్తున్నారు. అయితే కుమారుడి రాజకీయ భవిష్యత్తు కోసం టిడిపిలో చేరతారన్న ప్రచారం అయితే ఉంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# తిరుపతికి ఇంటర్నేషనల్ ఫ్లైన్

**తిరుమల :** తిరుపతి (రేణిగుంట) ఎయిర్‌పోర్టులో చాలా రోజుల తర్వాత అంతర్జాతీయ విమానం ఎంట్రీ ఇచ్చింది. దాదాపు తొమ్మిదేళ్ల తర్వాత తొలిసారిగా ఓ అంతర్జాతీయ విమానం సేఫ్‌గా ల్యాండ్ అయ్యింది. 2015 నవంబరు 22న తిరుపతిలో అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ఆ తర్వాత అంతర్జాతీయ విమానాల రాకపోకలు కొనసాగాయి.. అంతర్జాతీయ విమాన రాకపోకల కోసం అన్ని వసతులను కల్పించారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అంతర్జాతీయ విమానాల రాకపోకలపై ఫోకస్ పెట్టలేదనే విమర్శలు వచ్చాయి.ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగా.. మూడు నెలల్లోపే అంతర్జాతీయ విమానం ల్యాండ్ అయ్యింది. బహ్రెయిన్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ఎంపైర్ ఏవియేషన్ విమానం తిరుపతి ఎయిర్‌పోర్టుకు వచ్చింది. గల్ఫ్‌లో కేరళకు చెందిన ప్రవాస భారతీయుడు డాక్టర్ రవిపిళ్లై కుటుంబ సభ్యులతో కలిసి ఈ విమానంలో శ్రీవారి దర్శనార్థం తిరుపతికి వచ్చారు. ఏటా శ్రీవారి దర్శనానికి వచ్చే పిళ్లై ఈసారి కేంద్రం అనుమతితో ప్రత్యేక విమానంలో వచ్చారు. రాబోయే రోజుల్లో అంతర్జాతీయ విమాన సర్వీసులు నడపడానికి ఇది తొలి అడుగుగా భావిస్తున్నారు. రవిపిళ్లైకి విమానాశ్రయంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ స్వాగతం పలికారుసౌదీ అరేబియాలోని బెహరిన్ విమానాశ్రయం నుంచి ఈ ప్రత్యేక విమానం రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయానికి వచ్చింది. భారతీయ విమానాశ్రయ అధికారులు ప్రత్యేక విమానంలో వచ్చిన వారికి,అధికారులు పూర్తి సహాయ సహకారాలు అందించారు.అతి త్వరలో అంతర్జాతీయ విమానాలను తిరుపతి విమానాశ్రయంలో ప్రయాణికులతో ప్రారంభిస్తామని ఎయిర్‌పోర్ట్ అధికారులు తెలిపారు. తిరుమల శ్రీవారి దర్శనానికి నిత్యం వేలాదిమంది భక్తులు తరలివస్తుంటారు. అయితే కొందరు విదేశాల నుంచి నేరుగా తిరుపతికి వచ్చేందుకు విమాన సౌకర్యం లేదు.. వారు హైదరాబాద్, విజయవాడ వెళ్లి అక్కడి నుంచి మళ్లీ తిరుపతికి వెళ్లాల్సి వస్తుంది. ఇలాంటి సమయంలో అంతర్జాతీయ విమాన సర్వీసుల్ని తిరుపతి ఎయిర్‌పోర్టుకు నడిపితే ఉపయోగకరంగా ఉంటుందని చెబుతున్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సర్వీసులు నడపాలని కోరుతున్నారు.

# వైసీపీలో వలసలు ఆగినట్టేనా

**నెల్లూరు :** వైసీపీలో వలసలు ఆగినట్లేనా? లేక తాత్కాలికమా? ఇక వెళ్లేవారు ఎవరూ లేరా? అంటే రాజ్యసభ సభ్యుల్లో మాత్రం లేరనే చెప్పాలి. ఎందుకంటే మిగిలిన రాజ్యసభ సభ్యులు ఎక్కువ మంది తాము జగన్ పార్టీలోనే ఉంటామని చెప్పారు. మరికొందరు నేరుగా చెప్పకపోయినా జగన్ కు అత్యంత ఇష్టులు, సన్నిహితులు కావడంతో వారు కూడా పార్టీ మారే అవకాశం లేదంటున్నారు. ఇక రాజ్యసభ పదవికి రాజీనామా చేస్తే మళ్లీ చంద్రబాబునాయుడు తమను పెద్దల సభకు ఎంపిక చేస్తారన్న గ్యారంటీ కూడా లేదు. దీంతో ఇక దాదాపుగా వలసలు ఆగిపోయినట్లేనని పార్టీ నేతలు అభిప్రాయపడుతున్నారు. కానీ ఎమ్మెల్సీలు మాత్రం పార్టీని వీడే అవకాశాలున్నాయి.. వైసీపీకి రాజ్యసభ సభ్యులు మొత్తం పదకొండు మంది ఉన్నారు. వీరిలో మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్ యాదవ్ లు పార్టీని వీడి వెళ్లారు. వీరు టీడీపీలో చేరుతున్నా వారికి రాజ్యసభ పదవి ఇచ్చే అవకాశం లేదంటున్నారు. ఇక మిగిలిన తొమ్మిది మందిలో ఆర్ కృష్ణయ్య, మేడా రఘునాథరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, విజయసాయిరెడ్డి, గొల్ల బాబూరావులు క్లారిటీ ఇచ్చారు. తమ రాజకీయ ప్రయాణం జగన్ తోనేనని తేల్చి చెప్పారు. అంటే ఆరుగు రాజ్యసభ సభ్యులు ఈ విషయాన్ని చెప్పారు. ఇక మిగిలిన ఇద్దరు సభ్యుల్లో వైవీ సుబ్బారెడ్డి పార్టీ మారే అవకాశమే లేదు. మరొక సభ్యుడు పరిమళ నత్వాని కూడా రాజీనామా చేయకపోవచ్చు. దీంతో తొమ్మిది మంది రాజ్యసభ సభ్యులు పార్టీనే అంటిపెట్టుకునే ఉంటారన్న భరోసా పార్టీ అధినేత జగన్ లో ఉంది. ఎమ్మెల్సీల విషయంలో... మరోవైపు ఎమ్మెల్సీల విషయంలో ఈ గ్యారంటీ లేదు.ఎందుకంటే ఇప్పటికే ముగ్గురు ఎమ్మెల్సీలు పార్టీని వదిలి పెట్టి వెళ్లారు. మిగిలిన వారు వెళ్లరన్న గ్యారంటీ లేదు. ఎందుకంటే వైఎస్ జగన్ ఎమ్మెల్సీ పదవులు పార్టీ పట్ల అంకితభావం, నిబద్ధత లేని వారికి ఇచ్చారని పార్టీ వర్గాలే అంగీకరిస్తున్నాయి. టీడీపీ అధినేత చంద్రబాబు కేవలం ఎమ్మెల్సీలు, రాజ్యసభ సభ్యుల మీదనే ఫోకస్ పెట్టారు. ఎందుకంటే ఏ పదవి ఖాళీ అయినా అది తమ కూటమి ఖాతాలోనే పడుతుంది. ఎమ్మెల్యేలు వైసీపీకి పదకొండు మంది ఉన్నా వారి జోలికి వెళ్లదలచుకోలేదు. దీనికి కారణం కూడా లేకపోలేదు. పార్టీలోకి రావాలంటే రాజీనామా చేయాలని షరతు పెట్టడంతో ఏ ఎమ్మెల్యే రాజీనామాకు అంగీకరించే అవకాశం అయితే లేదు. మరో వైపు వైసీపీ అధినేత జగన్ యూకే పర్యటనకు వెళుతున్నారు. దాదాపు ఇరవై రోజుల పాటు ఆయన రాష్ట్రంలోనే ఉండరు. ఈ సమయంలో పార్టీ మారేందుకు ఎమ్మెల్సీలు సిద్ధపడతారా? అన్న చర్చ జరుగుతుంది. వారిని ఆపేందుకు జగన్ కూడా అందుబాటులో ఉండరు. ఇదే కరెక్ట్ సమయమని జంపింగ్ నేతలు భావిస్తారు. అందుకే సెప్టంబరు నెలలో ఎక్కువగా ఎమ్మెల్సీలు మారతారన్న ప్రచారం జరుగుతుంది. కానీ ఎమ్మెల్సీలు కూడా తమకు పదవి తిరిగి ఇస్తామని గ్యారంటీ టీడీపీ నుంచి వస్తే తప్ప మారరు. కానీ చంద్రబాబు ఇప్పుడున్న పరిస్థితుల్లో పార్టీ మారుతున్న వారికి అలాంటి హామీ ఇచ్చే అవకాశం లేదన్న భరోసా తప్ప వైసీపీ నేతల్లో మరొకటి కనిపించడం లేదు. మరి ఈ ఇరవై రోజుల్లో ఏం జరుగుతుందో చూడాలి మరి.

# 19 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

## - ఇద్దరు అరెస్టు

**తిరుపతి** సత్యవేడు అటవీ ప్రాంతంలో 19 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు ఇద్దరు స్మగ్లర్లు ను అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆర్ ఐ చిరంజీవి కి చెందిన ఆర్ ఎస్ ఐ ఎం. మురళీధర్ రెడ్డి టీమ్ మంగళవారం సత్యవేడు సమీపంలో బీరకుప్పం సెక్షన్ ఎస్కె మడుగు వద్ద కూంబింగ్ చేపట్టారు. బుధవారం ఉదయం భూపతేశ్వర కోన వద్ద కొందరు వ్యక్తులు ఎర్రచందనం దుంగలను మోసుకుని వస్తూ కనిపించారు. వారిని హెచ్చరించిన టాస్క్ ఫోర్స్ పోలీసులు, వారిని చుట్టుముట్టే ప్రయత్నం చేయగా, వారు దుంగలు పడవేసి పారిపోయారు.

అయితే పోలీసులు ఇద్దరిని పట్టుకో గలిగారు. వారిని తిరుపతి జిల్లా నాగలాపురంకు చెందిన వ్యక్తులు గా గుర్తించారు. వారిని తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. కేసు నమోదు చేసుకున్న ఎస్ ఐ సీహెచ్ రఫీ దర్యాప్తు చేస్తున్నారు.

# సింగ్ నగర్‌లో దోచేస్తున్నారు...

**విజయవాడ :** విజయవాడలో సింగ్‌నగర్ మొదలుకొని చాలా ప్రాంతాల్లో ముంపుకు గురయ్యాయి. ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. ముంపుతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో ఆయా ప్రాంతాల్లో ప్రజలు తాగు నీరు కూడా లేకుండా ఇబ్బంది పడుతున్నారు. ఇదే అవకాశంగా పాల ధరలు పెంచేశారు.ప్రభుత్వం అందించే ఆహార పదార్థాలు కూడా ముందుగా ఉండే కాండ్రిక, పాయకపురం వంటి ప్రాంతాల వరకు వెళ్తున్నాయి. శివారు ప్రాంతాలకు వెళ్లటం లేదు. విజయవాడలోని ఉడా కాలనీ, జర్నలిస్టు కాలనీ, రాజీవ్ నగర్, అజిత్ సింగ్ నగర్, ఆంధ్రప్రభ కాలనీ, నందమూరి నగర్, ఎల్‌బిఎస్ నగర్, వాంబే కాలనీ, మధురా నగర్, అయోధ్య నగర్, రామకృష్ణాపురం, కొత్త రాజరాజేశ్వరిపేట, పాత రాజరాజేశ్వరి పేట, పైపుల రోడ్డు, శాంతి నగర్, ప్రశాంతి నగర్, జక్కంపూడి, పాతపాడు, పి.నైనవరం, చిట్టినగర్, మిల్క్ ప్రాజెక్టు, వించిపేట, భవానీపురం, హెచ్‌బీ కాలనీ, విద్యాధరపురం ప్రాంతాల్లో ఉన్న వారికి సాయం కాస్తా జాప్యం జరుగుతోంది. అయితే ఇదే అదునుగా వ్యాపారులు రెచ్చిపోతున్నారు. ధరలను పెంచి అమ్ముతున్నారు.విజయవాడ సింగ్‌నగర్‌లో వ్యాపారులు, ప్రైవేటు బోట్ నిర్వాహకుల చేతివాటం. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఆహార పదార్థాలు సేకరించి అమ్మకం. శివారు కాలనీలకు ఆహారం తీసుకువెళ్లి సొమ్ము చేసుకుంటున్న వ్యాపారులు. పంపిణీలో అధికారుల పర్యవేక్షణ లేదని ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మూడు రోజులుగా ఆహారం పంపిణీ చేయలేదని బాధితుల ఆందోళన చేస్తున్నారు. బ్లాక్‌లో ఆహారం కొనుగోలు చేసేందుకు కూడా డబ్బులు లేవని బాధితులు లబోదిబోమంటున్నారు.వరదల్లో మునిగిపోయిన విజయవాడలో పాల కొరత తీవ్రమైంది. ఇదే అదునుగా వ్యాపారులు రేట్లు పెంచేశారు. అరలీటర్ పాల ప్యాకెట్ రూ.70-80 వరకు విక్రయిస్తున్నారు. దీంతో ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. ఇళ్లలో చిన్న పిల్లలు ఉన్నారని, కనీసం ఒక్క పాలు ప్యాకెటైనా ఇవ్వాలని అధికారులను వేడుకుంటున్నారు. విజయ డెయిరీ, కృష్ణ మిల్క్ యూనియన్ సెంట్రల్ ఆఫీస్ మునిగిపోవడంతో లక్షల లీటర్ల పాలు, పెరుగు ప్యాకెట్లు చెడిపోయాయి.మరోవైపు ముంపు ప్రాంతాల నుంచి సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు బోటు యజమానులు డబ్బులు వసూలు చేస్తున్నారు. దగ్గర ప్రాంతాలకు అయితే రూ.500 నుండి రూ.1,000 వరకు వసూలు చేస్తున్నారు. అదే దూర ప్రాంతాలకు అయితే రూ.1,500 నుండి రూ.4,000 వరకు వసూలు చేస్తున్నారని బాధితులు తెలుపుతున్నారు. కనీసం మానవత్వం కూడా లేకుండా ధర పెంచి మంచినీళ్లు, పాలు వంటి నిత్యావసర వస్తువులు అమ్ముతున్నారని, సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు డబ్బులు వసూలు చేస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ముంపు ప్రాంతాల్లో మంత్రులు, రాజకీయ నాయకుల పర్యటనలతో సహాయ చర్యలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. వీవీఐపీల ప్రోటోకాల్ కోసం పోలీసుల ఉరుకులు, పరుగులు పెడుతున్నారు. రూట్ క్లియర్ చేయడం, ట్రాఫిక్ క్లియర్ చేయడం కోసం పోలీసులు శ్రమిస్తున్నారు. సమీక్షల్లో అధికారులు, క్షేత్ర స్థాయిలో ఉన్న సిబ్బందితో సమన్వయం కుదరటం లేదు. రాజకీయ పర్యటనలకు బ్రేక్ ఇస్తే సహాయ చర్యల్లో వేగం పుంజుకునే అవకాశముంది. పలు ప్రాంతాల్లో పోలీస్ సిబ్బందికి కమ్యూనికేషన్ రేడియోలు అందలేదు. బ్యాటరీలు అయిపోవడంతో క్షేత్ర స్థాయి సిబ్బందికి సమాచారం అందటం లేదు. విజయవాడ నగరంలోని పలు ప్రాంతాల్లో కేటాయించిన విధుల్లో అందుబాటులో సిబ్బంది లేరు.హైకోర్టు, ఏపీ సెక్రటేరియట్‌కు వెళ్ళే కరకట్ట దారిలో మంతెన ఆశ్రమం వద్ద కరకట్టకు పడ్డ గండిని యుద్ధ ప్రాతిపదికన రిపేర్ చేస్తున్నందున ఏపీ హైకోర్టుకు రెండు రోజులు సెలవు ప్రకటించాల్సిందిగా, హైకోర్టు రిజిస్ట్రార్‌కు గుంటూరు కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి లేఖ రాశారు. గతంలో ఎన్నడూ లేనంతగా కృష్ణా నదిలో వరదలు వచ్చాయని, 11.4 లక్షల క్యూసెక్కుల నీరు ప్రకాశం బ్యారేజీకి వచ్చిపడిందని అందులో పేర్కొన్నారు. హైకోర్టు, ఏపీ సెక్రటేరియట్‌కు వెళ్ళే కరకట్ట దారిలో మంతెన ఆశ్రమం వద్ద కరకట్టకు పడ్డ గండి పడిందని, దాన్ని మరమ్మత్తులు చేసేందుకు రెండు రోజులు హైకోర్టుకు సెలవు ప్రకటించాలని కోరారు. అందులో భాగంగా రెండు రోజులు సెలవు ప్రకటించారు.విజయవాడలోని వరద బాధితులకు దాదాపు 75 వేల అత్యావసర మందుల కిట్లు పంపిణీ చేయనున్నట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు తెలిపారు. ఈ మేరకు అన్ని ఏర్పాటు పూర్తి చేసినట్లు తెలిపారు. విజయవాడ నగరంలో 14 మెడికల్ రిలీఫ్ క్యాంపులకు అత్యవసర కిట్లు చేరవేశామని అన్నారు. మరికొన్ని కిట్లను 10 మొబైల్ మెడికల్ వాహనాల ద్వారా అందిస్తామని చెప్పారు. రిలీఫ్ క్యాంపుల్లో 24 గంటలూ వైద్య సేవలు అందించేందుకు వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు.

# విలవిలలాడుతున్న బెజవాడ

**విజయవాడ :** కనీ, వినీ ఎరుగని వరదలివి. ఒక్కసారిగా కృష్ణమ్మ ఉప్పొంగిపోయింది. కృష్ణా నదిలో సంగమించే మున్నేరు.. బుడమేరు ఉగ్రరూపం దాల్చాయి. కుండపోత వానలతో వాన నీరు వరదనీరుగా మారి ఊళ్లను.. విజయవాడ నగరంలోని పలు కాలనీలను ముంచెత్తింది. గత రెండు దశాబ్దాల్లో రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిన అతి పెద్ద వరదల్లో ఇప్పుడు విజయవాడ వరద కూడా వచ్చి చేరింది. విజయవాడ నగరంలో 40% పైగా ప్రాంతము వరద ముంపునకు గురయింది. నగరం చుట్టూ ఉన్న రెండు నదులు, కృష్ణా ? బుడమేరు ఒడ్డు దాటి నగరాన్ని ముంచెత్తాయి. విజయవాడలో ఎప్పుడూ వరద అంటే తెలియని చాలా ప్రాంతాలు కూడా ఈసారి వరదల్లో మునిగిపోయాయి అంటే వరద తీవ్రత అర్థం చేసుకోవచ్చు. ఈ వరదలు ఎన్టీఆర్ జిల్లాలో 2.76 లక్షల మంది ప్రజలను ప్రభావితం చేశాయి. మనిషి ప్రకృతి ముందు ఎంత అల్పుడో మొన్న కేరళలోని వయనాడ్ బీభత్సం తెలియజేస్తే లేటెస్ట్‌గా బెజవాడ వరదలు మరోసారి కన్నెర్రశాయి. ముఖ్యంగా విజయవాడ సిటీ మధ్యలో ప్రవహించే బుడమేరు అనే చిన్న నది నాలుగు జిల్లాల ప్రజలను బెంబేలెత్తిస్తోంది. విజయవాడ సిటీ అయితే రెండు రోజులుగా నిద్ర పోవడం లేదు. సగానికిపైనే నగరం మొత్తం నీటిలో మునిగిపోయింది. విజయవాడ శివారు గ్రామాలు, ఏరియాలు పూర్తిగా బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. సింగ్‌నగర్, రామకృష్ణాపురం, నందమూరినగర్, నున్న, విజయవాడ వన్‌టౌన్, కృష్ణలంక, ఇబ్రహీంపట్నంలలో ఇళ్ళలోకి నీరు చేరిపోయింది. రామవరప్పాడు రైల్వే స్టేషన్ అయితే మొత్తానికి నీట మునిగింది. బుడమేరు వాగు తన విశ్వ రూపాన్ని చూపిస్తోంది. దాని కట్ట తెగిపోవడంతో విజయవాడను ముంచెత్తింది. చాలామంది ప్రజలు మునిగిపోయిన ఇళ్ళలోనే ఇంకా చిక్కుకు పోయారు. వారిని కాపాడటానికి కేంద్రం నుంచి ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, స్పీడ్ బోట్లు, హెలికాప్టర్లు ప్రత్యేకంగా విజయవాడ చేరుకున్నాయి.బుడమేరు అనేది మైలవరం కొండల్లో పుట్టిన ఒక పెద్ద వాగు. అయితే చరిత్రలో చాలా ఏళ్ళ నుంచి దానిని నదిగానే పరిగణిస్తూ అంటారు. ఏడాది పొడవునా ఏదో ఒక స్థాయిలో దీన్లో నీళ్ళు ఉంటాయి. కృష్ణా, గోదావరి పరివాహక ప్రాంతాల మధ్య విస్తరించి ఉన్న అతిపెద్ద మంచినీటి సరస్సు కొల్లేరుకు నీటిని సప్లయి చేసే అతి ముఖ్యమైన వాగుల్లో పుట్టిన ప్రాంతం నుంచి దాదాపు 170ఎవ దూరం ప్రవహించే బుడమేరులో ఏటా 10 వేల నుంచి 11 వేల క్యూసెక్కుల వరకు నీరు ప్రవహిస్తూ ఉంటుంది. అయితే 2005 ప్రాంతంలో వచ్చిన వర్షాలకు బుడమేరులో ఏకంగా 75 వేల క్యూసెక్కుల నీరు ప్రవహించింది అని చెబుతారు. అప్పుడే విజయవాడ చాలా వరకూ దెబ్బతింది. ఆ తరువాత 2009లో మరోసారి అలాంటి పరిస్థితే ఎదురైంది. బుడమేరు వాగు తన ప్రయాణంలో చాలా మలుపులు మెలికలు తిరుగుతూ ఉంటుంది. దానివల్ల ఎక్కువ ప్రవాహం వచ్చినపుడు అది గట్టు దాటి చుట్టూ ఉన్న ప్రాంతాలకు చేరిపోతూ ఉండేది. అందుకే ఈ నదికి బెజవాడ దుఃఖ:దాయని అని పేరు పడింది. 2005లో వచ్చిన భారీ వరదలు చూసిన ఇరిగేషన్ శాఖ బుడమేరు నది పొడవునా ఒక రిటైనింగ్ వాల్ నిర్మించాలనే సూచన చేసింది. దీనిపై అప్పట్లో కొంతమేర వర్క్ జరిగినా తరువాత పూర్తిగా పక్కన పెట్టేశారు. బుడమేరు నుంచి నీరు రెండు భాగాలుగా ఒకటి డైరెక్ట్‌గా కొల్లేరు చేరుకుంటే మరొకటి కృష్ణలో కలుస్తుంది. ఈ కృష్ణలో కలిసే భాగం మధ్యలో పోలవరం నుంచి వచ్చే కాలువతో చేరుతుంది. కొల్లేరుకు వెళ్ళే నది మధ్యలో కృష్ణ నుంచి విజయవాడ సిటీ మధ్యగా ప్రవహించే ఏలూరు కెనాల్‌లో కలుస్తుంది. బుడమేరు ప్రవహించే ప్రాంతంలో ఈ రెండు దశాబ్దాల్లో విపరీతంగా భూ ఆక్రమణలు, రియల్ ఎస్టేట్ వ్యవహారాలు పెరిగాయి. ఈ ప్రాంతాల్లో తక్కువ రేటుకే స్థలం లభిస్తుండడంతో పేద మధ్య తరగతికి చెందిన ప్రజలు కొనుగోలు చేసి ఇళ్ళు కట్టుకున్నారు. ఓటు బ్యాంకు పాలిటిక్స్ వారికి అండగా నిలబడడంతో అధికారులు కూడా మిన్నకుండి పోయారు అనే ఆరోపణలు ఉన్నాయి. దానితో బుడమేరు ప్రవహించే చాలా భాగం ఆక్రమణకు గురైంది. ఇప్పుడు భారీ వర్షాలు కురియడంతో పైనుంచి వచ్చిన వరద నీరు ఆ ఆక్రమణలను ముంచేసింది ప్రభుత్వం ఇప్పటికైనా చిత్తశుద్ధితో బుడమేరుకు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ సూచనలతో రిటైనింగ్ వాల్ నిర్మించడంతోపాటు నదీ పరివాహక ప్రాంతంలోని ఆక్రమణలను తొలగిస్తేనే బుడమేరుతో బెజవాడకు ఉన్న ప్రమాదం తొలగుతుంది అని పర్యావరణ వేత్తలు నిపుణులు చెబుతున్నారు .నగరం వేగంగా విస్తరించడం, బుడమేరు వాగు వరద మార్గాన్ని ఆక్రమణలు చేయడం సమస్యను మరింత తీవ్రతరం చేసింది. బుడమేరు ప్రవాహాన్ని మళ్లించడానికి గతంలో చేసిన ప్రయత్నాలు అర్థాంతరంగా నిలిచిపోయాయి. ప్రతిపాదిత పరిష్కారాలు అలాగే రాజకీయ ఎన్నికల హామీలు ఉన్నప్పటికీ విజయవాడ నగరం వరద ముప్పును తప్పించే పరిస్థితి మాత్రం ఇప్పటికీ రాలేదు. ప్రతి వానాకాలంలోనూ కొన్ని కాలనీలు వరదల్లో మునుగుతూనే ఉన్నాయి.

# రిటైనింగ్ వాల్ రాజకీయం

**విజయవాడ :** విజయవాడ వాసులని ఊహించని వరదలు ముంచెత్తాయి. సింగ్‌నగర్‌తో పాటు నగర శివారు ప్రాంతాలన్నీ నీట మునిగాయి. అక్కడి వారంతా ఉంటున్న ఇళ్లు వదిలి తట్టాబుట్టా సద్దుకుని... పునరావాసకేంద్రాల్లో ఉండాల్సిన పరిస్థితి. అలా కాకపోతే... ముంపులోనే కాలం వెళ్లదీయాల్సిన దుస్థితి. అయితే... ఎప్పుడూ నీట మునిగే... కృష్ణలంక, రాణిగారితోట ప్రాంతాలు మాత్రం వరద ముంపు నుంచి తప్పించుకున్నాయి. దీనికి కారణం కృష్ణలంక రిటైనింగ్ వాల్. ఇదే ఆ ప్రాంతాలను వరద ముంచెత్తకుండా కాపాడింది. వేల కుటుంబాలను కాపాడింది. రిటైనింగ్ వాల్ లేకపోయింటే... కృష్ణలంకతోపాటు రాణిగారితోట మునిగిపోయేవి. రిటైనింగ్ వాల్.. ఆ రెండు ప్రాంతాలను కాపాడింది. ఇది చాలా సంతోషించాల్సిన విషయం... అయితే ఏపీలో ఈ అంశమే ఇప్పుడు రాజకీయ రగడకు కారణమైంది. వేలాది కుటుంబాలను వరద ముప్పు నుంచి తప్పించిన కృష్ణలంక రిటైనింగ్‌ను కట్టింది తామంటే తామని అంటున్నాయి టీడీపీ, వైసీపీ. రిటైనింగ్ వాల్ క్రెడిట్ కోసం పోటీ పడుతున్నాయి. కృష్ణలంక రిటైనింగ్ వాల్ మొత్తం 12లక్షల క్యూసెక్కుల నీటిని తట్టుకునేలా దీన్ని నిర్మించారు. 474.51 కోట్లతో.. మొత్తం.. 3.44 కిలోమీటర్ల పొడవున ప్రకాశం బ్యారేజీ కింద ఈ వాల్ నిర్మాణం జరిగింది. మొత్తం ఆరు డివిజన్లకు రక్షణగా ఈ ప్రవహరీ గోడను ఏర్పాటు చేశారు. దీని వల్ల... ఇప్పుడు వేలాది కుటుంబాలు ముంపు బారిన పడకుండా తప్పించుకున్నాయి. కృష్ణలంక రిటైనింగ్ వాల్ లేకపోయింటే... విజయవాడలో కలలో కూడా ఊహించలేని విధ్వంసం జరిగి ఉండేదిరిటైనింగ్ నిర్మాణంపై ఇప్పుడు టీడీపీ , వైఎస్ఆర్‌సీపీ మధ్య మాటల యుద్ధం జరుగుతోంది. రిటైనింగ్ వాల్ కట్టింది తామే అని వైఎస్ఆర్‌సీపీ అంటుంటే... చరిత్ర తెలుకోకుండా మాట్లాడొద్దని టీడీపీ కౌంటర్ ఇస్తోంది..? ఇంతకీ రిటైనింగ్ వాల్ క్రెడిట్ ఎవరికి దక్కుతుంది...? అసలు ఏం జరిగింది...?విజయవాడ కృష్ణ రివర్ రిటైనింగ్ వాల్ ప్రాజెక్టు ఫేజ్-1 నిర్మాణ పనులు కాంగ్రెస్ హయాంలో 2009లో ప్రారంభించారు. 2009 నుంచి 2019 వరకు టీడీపీ హయాంలో కనీసం ఫేజ్-1 పనులు కూడా పూర్తిచేయలేకపోయారు. 2019లో వైఎస్ జగన్ ప్రభుత్వం ఏర్పడింది. వైఎస్ఆర్‌సీపీ హయాంలోనే రిటైనింగ్ వాల్ ఫేజ్-1 నిర్మాణ పనులతోపాటు ఫేజ్-2, ఫేజ్-3 కూడా పూర్తి చేస్తామని వైఎస్ఆర్‌సీపీ అంటోంది. తాము పూర్తిచేసిన కృష్ణలంక రిటైనింగ్ వాల్... విజయవాడకి ఒక రక్షణ వలయాన్ని ఏర్పాటు చేసింది. విజయవాడలో ఎన్నో వేల కుటుంబాల ప్రాణాలు, ఆస్తులను కాపాడింది. తాము నిర్మించింది ఈ రిటైనింగ్ వాల్‌కు... విజయవాడ చరిత్రలో ఎప్పటికీ ఒక ప్రత్యేక స్థానం ఉంటుందని వైసీపీ చెప్తోంది. అంతేకాదు.. మంచి చేసేందుకు మనసు రాని చంద్రబాబు.... జగన్ ప్రభుత్వంలో నిర్మించిన రిటైనింగ్ వాల్ క్రెడిట్‌ను కొట్టేసేందుకు ముందుంటాడంటూ విమర్శిస్తున్నారు.

# పాపం... బైరెడ్డి

**కర్నూలు :** వైసీపీ యువనేత బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి చుట్టూ ఉచ్చు బిగిస్తోంది. హత్య కేసులో ఆయనకు ఇబ్బందులు తప్పవని న్యాయ నిపుణులు చెబుతున్నారు. ఓ హత్య కేసులో ప్రధాన నిందితుడితో సిద్ధార్థ రెడ్డి ఫోన్లో మాట్లాడిన వాయిస్ కాల్ ఒకటి బయటకు వచ్చింది. అదే కేసులో సిద్ధార్థ రెడ్డి అనుమానితుడు కూడా. అయితే ప్రధాన నిందితుడితో సిద్ధార్థ రెడ్డి మాట్లాడిన వాయిస్ కాల్స్ కు సంబంధించిన సంభాషణలు హత్యకు గురైన వ్యక్తి కుమార్తెకు దొరకడం విశేషం. ఇప్పటికే ఈ హత్య కేసులో బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి ఎలాగైనా శిక్ష పడాలని మృతుడి కుమార్తె భావిస్తోంది. సరిగ్గా ఇటువంటి సమయంలోనే ఆమెకు కీలక సాక్షాలు చిక్కడం విశేషం. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని నందికొట్కూరు మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ తెలుగు సాయి ఈశ్వరుడు 2014లో దారుణంగా హత్యకు గురయ్యారు. దీనిపై కర్నూలు సిటీ మూడో పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదయ్యింది. ప్రధాన నిందితుడు చికెన్ భాషా కాగా.. వైసీపీ నాయకులు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి అనుచరుల మీద కేసులు నమోదు అయ్యాయి. విజయవాడ కోర్టులో కేసు విచారణ జరిగింది. అయితే ఈ కేసుకు సంబంధించి ప్రధాన నిందితుడిగా ఉన్న చికెన్ బాషా తో బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఫోన్లో మాట్లాడారు. ఆ వాయిస్ కాల్ రికార్డ్ మృతుడు కుమార్తె జ్యోతికి దొరికాయి. దీంతో ఈ వాయిస్ కాల్ రికార్డింగ్ సాక్ష్యాలుగా పరిగణించాలని ఆమె కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఆ పిటిషన్ ను విజయవాడ కోర్టు తిరస్కరించింది. విజయవాడ కోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ జ్యోతి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా విచారించిన హైకోర్టు విచారణను సెప్టెంబర్ ఐదో తేదీకి వాయిదా వేసింది. దీంతో బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి ఇబ్బందులు తప్పవని న్యాయ నిపుణులు హెచ్చరిస్తున్నారు.వైసిపి ఓడిపోవడంతో బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత ఐదేళ్ల వైసిపి హయాంలో సిద్ధార్థ రెడ్డి దూకుడుగా వ్యవహరించారు. నందికొట్కూరు షాడో ఎమ్మెల్యేగా పనులు చక్కబెట్టారు. సోషల్ మీడియాలో సైతం యాక్టివ్ గా ఉండేవారు. దీంతో బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి ఫ్యాన్ ఫాలోయింగ్ పెరిగింది. జగన్మోహన్ రెడ్డి సైతం శాప్ చైర్మన్ గా అవకాశం ఇచ్చారు. క్రీడల శాఖ మంత్రిగా ఉండే రోజాతో పాటు సిద్ధార్థ రెడ్డి హల్చల్ చేసేవారు. ముఖ్యంగా చంద్రబాబుతో పాటు లోకేష్ లపై విరుచుకుపడేవారు.వైసీపీ ఓటమి తర్వాత సైలెంట్ అయ్యారు.బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి స్వయానా బాబాయ్ రాజశేఖర్ రెడ్డి. ఎన్నికలకు ముందు తెలుగుదేశం పార్టీలో చేరారు ఆయన. రాజశేఖర్ రెడ్డి కుమార్తె బైరెడ్డి శబరి కి నంద్యాల టికెట్ ఇచ్చారు చంద్రబాబు. మంచి మెజారిటీతో ఎంపీగా ఆమె విజయం సాధించారు. పార్లమెంట్ లో అడుగుపెట్టారు. అయితే ఆది నుంచి నందికొట్కూరు నియోజకవర్గంపై దృష్టి పెట్టారు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి.అది ఎస్సీ నియోజకవర్గం కావడంతో.. అక్కడ పోటీ చేసేందుకు వీలు లేకపోయింది. అయినా సరే తనకు నచ్చిన ఎస్సీ అభ్యర్థిని నిలబెడుతూ షాడో ఎమ్మెల్యేగా వ్యవహరించేవారు. కానీ ఈసారి బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి సూచించిన నేతకు కాకుండా.. పక్క జిల్లా నాయకుడికి అవకాశం ఇచ్చారు జగన్. అయినా ఆయన ఓడిపోయారు.

రాజకీయంగా కూడా వరుసగా బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి కి షాక్ లు తగులుతున్నాయి. నందికొట్కూరు మున్సిపాలిటీ ఇప్పటికే చేజారింది. అక్కడ మున్సిపల్ చైర్మన్ తో పాటు కౌన్సిలర్లంతా టిడిపిలో చేరారు. సరిగ్గా ఇటువంటి సమయంలోనే పాత కేసు వెలుగులోకి వచ్చింది. పట్టు బిగించినట్లు కనిపిస్తోంది. గత ఐదు సంవత్సరాలుగా బాబాయ్ బైరెడ్డి రాజశేఖర్ రెడ్డిని విభేదించారు సిద్ధార్థ రెడ్డి. ఇప్పుడు ఆయన ఏకంగా అధికార పార్టీలో ఉన్నారు. ఆయన కుమార్తె ఎంపీగా గెలిచారు. దీంతో ఇంటా బయటా.. బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి ఇబ్బందులు తప్పడం లేదు.

# విశాఖ కూటమిలో లుకలుకలు

**విశాఖపట్టణం :** టిడిపి కూటమి ప్రభుత్వంపై జనసేన ఎమ్మెల్యే ఆగ్రహంగా ఉన్నారా? నియోజకవర్గంలో తన మాట చెల్లుబాటు కాకపోవడం పై అసంతృప్తికి గురయ్యారా? టిడిపి నేతల పెత్తనాన్ని సహించలేకపోతున్నారా? అందుకే తిరుగుబాటుకు ప్రయత్నించారా? ఏపీ పొలిటికల్ సర్కిల్లో ఆసక్తికర చర్చ నడుస్తోంది. జనసేన ఎన్నికల్లో సంపూర్ణ విజయం సాధించింది. పొత్తులో భాగంగా 21 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేసిన ఆ పార్టీ శత శాతం విజయం సాధించింది. రాష్ట్ర క్యాబినెట్లో మూడు మంత్రి పదవులను పొందింది. పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కీలక నాలుగు శాఖలతో పాటు డిప్యూటీ సీఎం హోదాను దక్కించుకున్నారు. టిడిపి తో పొత్తు మరో 10 ఏళ్ల పాటు కొనసాగాలని ఆయన ఆకాంక్షిస్తున్నారు. అప్పుడే ఈ రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని భావిస్తున్నారు. జనసేన శ్రేణులకు సైతం ఈ విషయంలో స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. టిడిపి తో సమన్వయం చేసుకోవాలని సూచించారు. అయితే ఇప్పుడు ఏకంగా ఒక ఎమ్మెల్యే టిడిపి కూటమి ప్రభుత్వంపై తిరుగుబాటు చేశారని వార్తలు వినిపిస్తున్నాయి. ఇంతకీ ఆయన ఎవరంటే పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు. ఎన్నికలకు ముందు వైసీపీ నుంచి జనసేనలో చేరారు ఆయన. పొత్తులో భాగంగా పెందుర్తి సీటును జనసేనకు కేటాయించారు. ఇప్పటికే అక్కడ సీనియర్ నేత, మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి టిడిపి ఇన్చార్జిగా ఉన్నారు. ఆయనకు కాదని పంచకర్ల రమేష్ బాబుకు జనసేన తరఫున టికెట్ ఇచ్చారు. దీంతో బండారు సత్యనారాయణమూర్తి మాడుగులకు షిఫ్ట్ కావాల్సి వచ్చింది. అయితే ఎన్నికల్లో ఇద్దరూ గెలిచారు.అయితే పెందుర్తి నియోజకవర్గం లో తన మాట చెల్లుబాటు కావడం లేదన్నది పంచకర్ల రమేష్ బాబు బాధ. 2009లో ప్రజారాజ్యం పార్టీ తరఫున ఇదే పెందుర్తి నుంచి గెలిచారు పంచకర్ల. బండారు సత్యనారాయణమూర్తి పై గెలవడంతో వారిద్దరికీ అంతగా పడడం లేదు. అందుకే ఈ ఎన్నికల్లో తనకు టికెట్ కావాలని పట్టు పట్టారు బండారు సత్యనారాయణమూర్తి. చివరకు మాడుగుల వెళ్లినా..పెందుర్తి పై మాత్రం ఆశ చావలేదు. అందుకే పెందుర్తి పై పట్టు సాధిస్తున్నారని తెలుస్తోంది. దీంతో పంచకర్ల రమేష్ బాబు ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు.తాజాగా పోలీస్ అధికారుల బదిలీలు జరిగాయి. తన నియోజకవర్గంలోని పెందుర్తి, పరవాడ పోలీస్ స్టేషన్లలో అనుకూల అధికారుల కోసం లేఖలు ఇచ్చారు ఎమ్మెల్యే. కానీ ఎమ్మెల్యే సిఫారసులు పని చేయలేదు. ఎమ్మెల్యే ఒకరిని సూచిస్తే.. మరొకరిని అక్కడ నియమించారు. సాక్షాత్ హోం మంత్రి వంగలపూడి అనిత ఇదే జిల్లాకు చెందినవారు. తన లేఖలకు కనీస పరిగణలోకి తీసుకోకపోవడంతో పంచకర్ల రమేష్ బాబు తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. అందుకే పోలీస్ శాఖ పై అసంతృప్తి వ్యక్తం చేస్తూ తనకున్న సెక్యూరిటీని సరెండర్ చేశారు. దీంతో ఇది హాట్ టాపిక్ గా మారింది. ఒక విధంగా చెప్పాలంటే టిడిపి కూటమి ప్రభుత్వంపై తిరుగుబాటు చేసినట్టేనని కామెంట్స్ వినిపిస్తున్నాయి.పెందుర్తిలో పట్టు బిగించాలన్నది బండారు సత్యనారాయణమూర్తి ప్రయత్నం. నియోజకవర్గాల పునర్విభజనకు ముందు పరవాడ నియోజకవర్గం ఉండేది. అక్కడ సుదీర్ఘకాలం బండారు సత్యనారాయణమూర్తి ప్రాతినిధ్యం వహిస్తూ వచ్చారు. అతనికి అక్కడ క్యాడర్ ఉంది. అందుకే తన రాజకీయ వారసుడిగా కుమారుడిని తెరపైకి తెచ్చారు. ఎన్నికల్లో కుమారుడికి టికెట్ ఇవ్వాలని చంద్రబాబుకు కోరారు. అయితే పెందుర్తి జనసేనకు కేటాయించడంతో కొద్దిరోజులపాటు బండారు సత్యనారాయణమూర్తి అసంతృప్తికి గురయ్యారు. వైసీపీలో చేరతారని కూడా ప్రచారం సాగింది. అయితే కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు సత్యనారాయణమూర్తికి స్వయానా అల్లుడు. కింజరాపు కుటుంబం ఒత్తిడి మేరకు బండారు సత్యనారాయణమూర్తికి అప్పటికప్పుడు మాడుగుల టిక్కెట్ ఇచ్చారు. అయితే మాడుగులలో గెలిచినా.. పెందుర్తి పై మాత్రం ఆశ తగ్గలేదు.

# దేవర నుంచి కొత్త పోస్టర్ విడుదల

ఎన్టీఆర్ కథానాయకుడిగా కొరటాల శివ దర్శకత్వంలో రూపొందిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'దేవర' జనతా గ్యారేజ్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత వీరిద్దరి కాంబోలో ఈ సినిమా రానుండటంతో భారీ అంచనాలు ఉన్నాయి. ఇక రెండు భాగాలుగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో జాన్వీకపూర్ కథానాయికగా నటిస్తుండగా, బాలీవుడ్ స్టార్ నటుడు సైఫ్ అలీఖాన్ విలన్ పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమాను సెప్టెంబర్ 27న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. విడుదల తేదీ దగ్గర పడటంతో వరుస అప్‌డేట్‌లను ప్రకటిస్తుంది చిత్రబృందం. ఇప్పటికే మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ ఫియర్ సాంగ్‌తో పాటు సెకండ్ సింగిల్ చుట్టమల్లే పాటలను విడుదల చేయగా.. ఈ రెండు పాటలు యూట్యూబ్‌లో దూసుకుపోతున్నాయి. అయితే తాజాగా ఈ మూవీ నుంచి థర్డ్ సింగిల్ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ మూవీ నుంచి థర్డ్ సింగిల్ 'దావుడి' సాంగ్‌ను ఈరోజు సాయంత్రం 5.04 గంటలకు విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది.



## సినీ తారల విరాళాలు

అత్యధికంగా రెండుకోట్లు ప్రకటించిన ప్రభాస్ రెండు తెలుగు రాష్ట్రాల్లో వరదల నేపథ్యంలో తెలుగు సినీ పరశ్రమ నుంచి విరాళాలు వెళు వెత్తు తున్నాయి. జూ. ఎన్టీఆర్‌తో ప్రారంభమైన ఈ సాయం కొనసాగుతూనే ఉంది. ఇప్పటికే మంగళవారం రోజున జూ. ఎన్టీఆర్, సూపర్ స్టార్ మహేశ్ బాబు, పవన్ కల్యాణ్, బాలకృష్ణ, విశ్వక్ సేన్, సిద్దు జొన్నలగడ్డ, కథానాయిక అనన్య నాగళ్ల, యాంకర్ స్రవంతి, దర్శకుడు త్రివిక్రమ్, నిర్మాతలు రాధాకృష్ణ, వంశీ, ఆయ్ మూవీ టీం తమవంతు సాయంగా ప్రకటించిన ఇషయం తెలిసిందే.

తాజాగా బుధవారం మెగాస్టార్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెరో రూ.50 లక్షల సాయం ప్రకటించగా, అదేబాటలో అల్లు అర్జున్ కూడా తనవంతుగా రెండు రాష్ట్రాలకు రూ.50 లక్షల చొప్పున సాయం ప్రకటించారు. ఇక పాన్ ఇండియా సూపర్ స్టార్ ప్రభాస్ కోటి చొప్పున రెండు కోట్ల విరాళం ప్రకటించి తన సేవాగుణాన్ని మరో సారి చాటుకున్నాడు.

అదే విధంగా కమెడియన్ అలీ ఆంధ్రప్రదేశ్‌కు రూ.3 లక్షలు, తెలంగాణకు రూ.3 లక్షల చొప్పున రూ.6లక్షల విరాళం ప్రకటించారు. కోట శ్రీనివాసరావు లక్ష సాయం ప్రకటించారు.

## హేమ కమిటీ రిపోర్ట్ గురించి అడక్కండి:హీరోయిన్ ఆండ్రియా జెర్మయ్య



మలయాళ చిత్రపరిశ్రమలో అవకాశాల పేరుతో 'అడ్జెస్ట్‌మెంట్'పై జస్టిస్ హేమ కమిషన్ ఇచ్చిన నివేదికపై తనను ప్రశ్నించవద్దంటూ సింగర్, హీరోయిన్ ఆండ్రియా జెర్మయ్య స్పష్టంచేశారు. తిరువాన్మియూరులో ఓ ప్రైవేట్ కార్యక్రమంలో ఆమె పాల్గొంది. ఈ సందర్భంగా ఆమెను మీడియా జస్టిస్ హేమ కమిషన్‌పై ప్రశ్నలు సంధించింది. దీనికి ఆండ్రియా జెర్మయ్య సమాధానమిస్తూ, చిత్రపరిశ్రమలో మహిళల లైంగిక వేధింపులపై జస్టిస్ హేమ కమిషన్ ఇచ్చిన నివేదికపై నో కామెంట్స్, ఈ అంశంలో ఎలాంటి ప్రశ్నలు అడగొద్దు' అంటూ కోరారు. నిజానికి ప్రతి అంశంలో ఎంతో బోల్డ్‌గా స్పందించే నటి ఆండ్రియా.. జస్టిస్ హేమ కమిషన్‌పై మాట్లాడేందుకు నిరాకరించడం ఇపుడు చర్చనీయాంశంగా మారింది.



# దర్శకుడు హరీశ్ శంకర్ పెద్దమనసు

## మిస్టర్ బచ్చన్ ఫెయిల్యూర్‌తో 2కోట్లు వాపస్

మాస్ మహారాజ రవితేజ, దర్శకుడు హరీశ్ శంకర్ కాంబోలో వచ్చిన తాజా చిత్రం 'మిస్టర్ బచ్చన్' 'నామ్ తో సునా హోగా' అనేది ఈ సినిమా ట్యాగ్‌లైన్. షాక్, మిరపకాయ్ వంటి సూపర్ హిట్ సినిమాల తర్వాత రవితేజ, హరీశ్ శంకర్ కాంబోలో ఈ సినిమా రావడంతో మూవీపై భారీ అంచనాలు ఉన్న విషయం తెలిసిందే. అయితే ఈ అంచనాలను అందుకోలేక పోయింది ఈ చిత్రం.

ఇండిపెండెన్స్ కానుకగా ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాగా.. ఫస్ట్ షో నుంచే మిక్స్‌డ్ టాక్ రావడంతో బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ అందుకోవడమే కాకుండా.. సోషల్ మీడియాలో విపరీతంగా ట్రోల్ అయ్యింది ఈ చిత్రం. అయితే ఈ సినిమాకు వచ్చిన నష్టాల వలన దర్శకుడు హరీశ్ శంకర్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలస్తుంది. ఈ మూవీ వలన నష్టపోయిన నిర్మాతకు హరీశ్ శంకర్ తన రెమ్యూనరేషన్ నుంచి రూ.2 కోట్లు వెనక్కి ఇచ్చినట్లు సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఈ సినిమాకు హరీశ్ శంకర్ దర్శకుడిగా రూ.10 కోట్ల రెమ్యూనరేషన్ తీసుకున్నట్లు సమాచారం.

ఇందులో నుంచే నిర్మాతకు రూ.2 కోట్లు తిరిగి ఇచ్చినట్లు టాక్. అయితే హరీశ్ శంకర్ చేసిన పనికి రవితేజ అభిమానులతో పాటు నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ ఈ సినిమాను నిర్మించగా.. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటించింది.

# జనక అయితే గనక విడుదల వాయిదా

దిల్ రాజు ప్రొడక్షన్స్ పతాకంపై రూపొందుతోన్న సినిమా'జనక అయితే గనక' విడుదల వాయిదా పడింది.. శిరీష్ సమర్పణలో హర్షిత్ రెడ్డి, హన్షిత రెడ్డి నిర్మించారు. అంబాజీపేట మ్యారేజ్ బ్యూరో, ప్రసన్నవదనం వంటి వరుస హిట్ చిత్రాల తర్వాత సుహాస్ హీరోగా నటించగా సంకీర్తన కథానాయికగా చేసింది. సందీప్ రెడ్డి బండ్ల దర్శకత్వం వహించారు. విజయ్ బుల్గానిన్ సంగీతం అందించారు. ఇటీవల విడుదల చేసిన సినిమా ట్రైలర్ మంచి ఆదరణను కూడా దక్కించుకుంది. అయితే అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అయింది. ఈక్రమంలో సెప్టెంబర్ 7న థియేటర్లలో రిలీజ్ చేస్తున్నట్లు విడుదల తేదీని కూడా ప్రకటించి ప్రమోషన్ కార్యక్రమాలు సైతం ప్రారంభించారు. ఇదిలావుండగా ఏపీ, తెంగాణ రాష్ట్రాల్లో తుఫాన్ వల్ల వరద భీభత్సం జరగడం, చాలామంది చనిపోవడం, ఇండ్లు మునగడం, తదితర సమస్యలు తలెత్తాయి.




## శరవేగంగా గుడ్ బ్యాడ్ అగ్లీ మూవీ షూటింగ్



కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ తో పాన్ ఇండియా ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ రూపొందిస్తున్న బి÷-గగెస్ట్ ఎంటర్‌టైనర్ చిత్రం 'గుడ్ బ్యాడ్ అగ్లీ' ఈ తెలుగు-తమిళ ద్విభాషా చిత్రానికి అధిక్ రవిచంద్రన్ రచన, దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం ఈ మూవీ హైదరాబాద్‌లో శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన లుక్ పోస్టర్స్ మంచి స్పందనను రాబట్టుకోగా తాజాగా ఇంట్రెస్టింగ్ అప్డేట్ బయటకు వచ్చింది. అయితే.. ఈసినిమాలో ఇప్పటివరకు హీరోయిన్‌ను ఇంకా ఎంపిక చేయలేదు. ఈ నేపథ్యంలో తాజాగా ఈ మూవీ కోసం త్రిష(÷సతిబఠజీ)ను ఎంపిక చేశారు. ఈ మేరకు ఒప్పంద పత్రాలపై సంతకాలు కూడా పూర్తి చేశారు. త్వరలోనే అజిత్ - త్రిష కాంబినేషన్‌లో తెరకెక్కించే సన్నివేశాలను షూట్ చేసేలా దర్శకుడు ఆధిక్ రవిచంద్రన్ ప్లాన్ చేస్తున్నారు.

# బిజినెస్ హబ్‌గా తెలంగాణ

శిక్షణ ఇచ్చి, వారిని సోలార్ సిలిండర్ బిజినెస్ వైపు మనం ప్రోత్సహించాలి.

### ఒక్క నిమిషం కూడా కరెంట్ సరఫరా ఆగొద్దు

అటవీ భూముల్లోనూ సోలార్ విద్యుత్ ఉత్పత్తికి అధికారులు ఏర్పాట్లు చేయాలి. ప్రతీ ఏడాదికి 40వేల మెగావాట్స్ విద్యుత్ అందుబాటులో ఉండేందుకు చర్యలు చేపట్టాలి. ఓ ప్లాన్ ప్రకారం నడుచుకుని విద్యుత్ పై దుబారాను తగ్గించాలి. ఓవర్ లోడ్ సమస్యకు శాశ్వత పరిష్కారంపై ఆలోచించాలి. ఒక్క నిమిషం కూడా తెలంగాణలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉండొద్దు. వినియోగదారులకు 24గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నామన్న నమ్మకం కలిగించాలి. వినియోగదారులకు మాత్రం విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని' సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు.

# ప్రధాని సింగపూర్ పర్యటన

### ప్రధానికి ఘన స్వాగతం

ప్రధాని మోదీ రెండ్రోజుల పాటు సింగపూర్లో పర్యటించనున్నారు. ప్రధాని నరేంద్ర మోదీకి ప్రవాస భారతీయుల నుంచి ఘన స్వాగతం లభించింది. ఆగ్నేయ ఆసియా దేశంలో ఆయనకు స్వాగతం పలికేందుకు భారతీయ సంఘం సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో పిఎం మోడీ తన కోసం ప్రదర్శన ఇస్తున్న కళాకారులతో కలిసి 'ఢోల్' (డ్రమ్) వాయించారు. తనకు ఘన స్వాగతం పలికినందుకు సింగపూర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఓ వీడియో పోస్ట్ చేశారు. దీనిలో ఒక కళాకారుడు డ్రమ్ వాయిస్తుండగా ప్రధాని అతడి వద్ద నుంచి డ్రమ్ తీసుకుని లయబద్ధంగా వాయించారు. అక్కడికి చేరుకున్న కళాకారుల ప్రదర్శనకు అనుగుణంగా ప్రధాని వాయించడం గమనార్హం. డ్రమ్ వాయిస్తూ అక్కడ గుమికూడిన భారతీయ సమాజాన్ని ఉత్సాహ పరిచే ప్రయత్నం చేశారు.

### అంతకు ముందు బ్రూనే వెళ్లిన మోదీ

అంతకుముందు ప్రధాని మోదీ బ్రూనై చేరుకుని అక్కడి సుల్తాన్ హాజీ హసనాల్ బోల్కియాను కలుసుకుని సింగపూర్ వెళ్లిపోయారు. ఈ సందర్భంగా ఇరువురు నేతల సమక్షంలో భారత్, బ్రూనై మధ్య పలు ఒప్పందాలు కుదిరాయి. భారతదేశ యాక్ట్ ఈస్ట్ పాలసీ పరంగా ప్రధాని మోదీ సింగపూర్ పర్యటన చాలా ముఖ్యమైనది. సింగపూర్‌లో ప్రభుత్వం మారి లారెన్స్ వాంగ్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తరుణంలో ఆయన పర్యటన జరుగుతోంది.

### రాఖీలు కట్టిన మహిళలు

సింగపూర్‌లోని హోటల్‌కు ప్రధాని మోదీ చేరుకున్న వెంటనే అక్కడ ఉన్న భారతీయ కమ్యూనిటీ ప్రజలు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ప్రధాని అక్కడి ప్రజలకు ఆటోగ్రాఫ్‌లు కూడా ఇచ్చారు. భారత సంతతికి చెందిన మహిళలు కూడా ప్రధాని మోదీకి రాఖీ కట్టారు. ఈ సందర్భంగా ప్రజల్లో ఉత్సాహం కనిపించింది. భారతీయ కమ్యూనిటీ ప్రజల ఉత్సాహాన్ని చూసిన ప్రధాని మోదీ కూడా మహారాష్ట్ర ట్యూన్‌కు డోలు వాయించారు. ఈ సందర్భంగా 'గణపతి బప్పా మోర్యా' అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పీఎం మోడీ డ్రమ్ వాయిస్తున్న వీడియో సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అయింది. అక్కడ ప్రధాని దాదాపు ఆరు సంవత్సరాల తర్వాత జరుపుతున్న మొదటి పర్యటన ఇదే.

### స్నేహాన్ని పెంపొందించే లక్ష్యంతో..

ప్రధాని మోదీ స్వాగత సమయంలో కళాకారులతో చేరిన వీడియోను మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఎక్స్ లో పోస్ట్ చేశారు. సింగపూర్‌లో కూడా మహారాష్ట్ర ఉత్సాహం, సంస్కృతి కనిపించిందన్నారు. ప్రధాని మోదీ ఎక్స్ లో షేర్ చేసిన వీడియోలో తనను కలవడానికి గుమిగూడిన భారతీయ ప్రవాసులను చూడవచ్చు. ఈరోజు తెల్లవారుజామున సింగపూర్‌లో జరిగే సమావేశాల కోసం తాను ఎదురు చూస్తున్నానని ఇరు దేశాల మధ్య స్నేహాన్ని పెంపొందించే లక్ష్యంతో తన పర్యటన ఉంటుందని ఎక్స్ లో పేర్కొన్నారు. సింగపూర్‌లో ప్రధాని మోదీకి ఇది ఐదవ అధికారిక పర్యటన. చివరిసారిగా 2018లో సింగపూర్‌కు వెళ్లిన మోదీ, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌తో పాటు ఇతర ప్రభుత్వ అధికారులు కూడా ఉన్నారు.

# కేసీఆర్ కనబడుటలేదు

ఆదేశించారని హరీశ్ రావు తెలిపారు. నిత్యావసర సరుకులను గురువారం సిద్దిపేట నుంచి ఖమ్మం వరద బాధితుల ఇంటింటికి అందిస్తామని చెప్పారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు ఖమ్మంలో వరదలు వచ్చాయన్నారు. తాను ఖమ్మం వెళ్లి వరద బాధితులను పరామర్శించానని హరీశ్రావు తెలిపారు. వారిని చూస్తే తన కళ్లలో కన్నీళ్లు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. వరద బాధితులకు సహాయం చేయడానికి అందరు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. బుధవారం సిద్దిపేటలో అమర్నాథ్ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమంలో హరీశ్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానికులకు మట్టి వినాయకుని పంపిణీ చేశారు. చెరువులను కాపాడడం మన అందరి బాధ్యత అని, మట్టి వినాయకులను పూజిద్దామని పిలుపునిచ్చారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో చెరువులో చేపలు చనిపోతున్నాలని, పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌విగ్రహాలు వద్దని అన్నారు.

# వరదలకు చంద్రబాబే కారణం

సృష్టించిన విషయం తెలిసిందే. పదుల సంఖ్యలో మృతి చెందగా, వందల సంఖ్యలో ప్రజలు నిరాశ్రయులయ్యారు. ఖమ్మంతోపాటు పలు జిల్లాల్లోనూ భారీ పంట నష్టం జరిగింది.అయినప్పటికీ ప్రతిపక్ష నేత హోదాలో ఉన్న కేసీఆర్ వరద బాధితులను పరామర్శించేందుకు బయటకు రాకపోవడంపై ఇప్పటికే అధికార పక్షం నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే కేసీఆర్ కనబడుట లేదు అంటూ పోస్టర్లు ప్రత్యక్షం కావడం కలకలం రేపుతోంది. కేసీఆర్ ప్రజల్లోకి రాకపోయినప్పటికీ.. హరీశ్ రావుతోపాటు పలువురు బీఆర్ఎస్ నేతలు వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి బాధితులను పరామర్శించారు.

### వరద బాధితులకు బీఆర్ఎస్ విరాళం

భారీ వర్షాల కారణంగా ప్రాణాలు కోల్పోయిన, నిరాశ్రయులైన బాధితులను ఆదుకునేందుకు బీఆర్ఎస్ ముందుకు వచ్చింది. ఖమ్మం వరద బాధితులకు సాయం అందించేలా కేసీఆర్ఆదేశాల మేరకు తమ పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఒక నెల జీతాన్ని విరాళంగా ఇస్తున్నామని సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీమంత్రి హరీశ్రావు వెల్లడించారు. ఈ మేరకు ఆయన, బీఆర్ఎస్ ప్రతినిధులు ఒక నెల జీతం విరాళంగా ప్రకటించారు. ఖమ్మం వరదలపై కేసీఆర్ విచారం వ్యక్తం చేశారని, బాధితులకు సాయం అందించాలని ఆయన చంద్రబాబు క్షమాపణ చెప్పటంతో పాటుగా మరణించిన కుటుంబాలకు రూ 25 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని జగన్ డిమాండ్ చేసారు. విజయవాడ రాజరాజేశ్వరి నగర్ లో మాజీ సీఎం జగన్ పర్యటించారు. బాధితులను పరామర్శించారు. వరద అంచనాలో సహాయక చర్యల్లో ప్రభుత్వం విఫలమైందని జగన్ ఆరోపించారు.

చంద్రబాబు తన ఇంటి వద్దకు వరద నీరు రాకుండా అడ్డుకొనేందుకు అర్ధరాత్రి బుడమేరు వరద నీటిని విజయవాడ వైపు మళ్లించారని విమర్శించారు. తన ఇంట్లో నీరు వస్తే వచ్చి కలెక్టరేట్ లో పడుకున్నారని వ్యాఖ్యానించారు. ఇంత వరద వస్తే ఎక్కడా రిలీఫ్ క్యాంపులు ఏర్పాటు చేయలేదన్నారు. తన తప్పులను కప్పి పుచ్చుకోవటానికి అధికారుల పైన నెపం మోపుతున్నారని విమర్శించారు. గత బుధవారం నుంచి తుఫాను పైన హెచ్చరికలు వస్తే చంద్రబాబు సమీక్షలు ఎందుకు చేయలేదని జగన్ నిలదీసారు. రాష్ట్రంలోని ప్రాజెక్టులు, రిజర్వాయర్లలో నీటి సామర్థ్యం పైన ఎప్పటికప్పుడు సమాచారం వస్తుందని వస్తున్న వరద ఆధారంగా ముందస్తు నిర్ణయాలు ఎందుకు లేవని ప్రశ్నించారు.ముందస్తుగానే అధికార యంత్రాగానికి బాధ్యతలు అప్పచెప్పి ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదన్నారు.
చంద్రబాబు తన ఒప్పుకొని బాధిత కుటుంబలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు. తమ హాయంలో వరదలు వస్తే ఆర్భాటాలకు పోకుండా అధికారులు, సచివాలయ, వాలంటీర్ వ్యవస్థతో సేవలు అందిచామన్నారు. బుడమేరు మీద వెలగేరు రెగ్యులేటరీ మీద లాక్స్ ఎవరి ఆదేశాలతో ఎత్తారో చెప్పాలని జగన్ డిమాండ్ చేసారు. ఆ కారణంగానే విజయవాడకు వరద వచ్చిందనన్నారు. చంద్రబాబు కారణంగానే 32 మంది ప్రాణాలు కోల్పోయారని ఆరోపించారు. గతంలో ప్రచారం కోసం రాజమండ్రిలో పుష్కరాల సమయంలో 29 మందిని బలి గొన్నారని గుర్తుచేసారు. ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా వచ్చిన వరదలు కావటంతో ప్రాణాలు కోల్పోయిన ప్రతీ కుటుంబానికి రూ 25 లక్షల పరిహారం...నష్టపోయిన ప్రతీ ఇంటికి రూ 50 వేలు ఇవ్వాలని జగన్ డిమాండ్ చేసారు.

# హైడ్రా నెక్ట్స్ టార్గెట్ ఫిక్స్..?

కట్టడాలు నిర్మించిన వారి గుండెల్లో రైళ్లు పరిగెత్తుతున్నాయి. ఎప్పుడు, ఎక్కడి నుంచి, ఏ బుల్డోజర్ వచ్చి తమ ఇళ్లు కూల్చేస్తుందో అని భయం భయంగా గడుపుతున్నారు. ఈ క్రమంలోనే హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్. నగరంలోని చెరువులు, కుంటలు, నాలాలు కబ్జా చేసినట్లు ఫిర్యాదులు అందిన ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే తాజాగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అడ్డాలో ఏవీ రంగనాథ్ అధికారులతో కలిసి పర్యటించారు. ఆ ప్రాంతంలో ఉన్న అక్రమ కట్టడాల గురించి ఆరా తీశారు. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ బుధవారం మేడ్చల్ జిల్లా జవహర్ నగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ మేకల కావ్యకు చెందిన ఫామ్‌హౌస్‌కు అనుమతులు లేవని గుర్తించారు. అంతేకాకుండా అంబేడ్కర్ నగర్‌లోని ఇంద్రా చెరువు, డంపింగ్ యార్డు సమీపంలోని నాలా ఆక్రమణకు గురైనట్టు హైడ్రా అధికారులు తేల్చారు. ఇక ఫామ్‌హౌస్‌కు అనుమతులు జారీ చేసిన అధికారులపై చెరువు ఆక్రమణలపై అలసత్వం ప్రదర్శించిన అధికారులపైనా చర్యలు తీసుకోనున్నట్టు ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు.ఈ సందర్భంగా ఆక్రమణదారులకు ఏవీ రంగనాథ్ వార్నింగ్ ఇచ్చారు. పేద వారిపై అయినా కాస్త జాలి చూపిస్తామేమో గాని చెరువులు, కుంటలు, నాలాలు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన బడా బాబులను మాత్రం ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. ఫామ్‌హౌస్‌లను, నిర్మాణాలను ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే కూల్చి వేస్తామని రంగనాథ్ స్పష్టం చేశారు. అయితే పేదల పేరుతో ఇళ్ల నిర్మాణాలు చేపట్టి ప్రభుత్వాన్ని మోసం చేయాలని చూస్తే మాత్రం ఊరుకునేది లేదని వార్నింగ్ ఇచ్చారు. అలాంటి వారిపై మరింత కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాగా తాజాగా హైడ్రా కమిషనర్ తన బృందంతో జవహర్ నగర్‌లో పర్యటించడంపై ఇక హైడ్రా నెక్ట్ టార్గెట్ అక్కడే అని స్థానికులు చర్చించుకుంటున్నారు.

## సిరిసిల్లలో పవర్ లూం క్లస్టర్‌ను మంజూరు చేయండి

అధికం అవుతుందన్నారు. కనుక ముడిసరుకు ఖర్చులు పెరగడంతో చేనేత కార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని వారికి సబ్సిడీని 80 శాతం మేరకు పెంచాలని బండి సంజయ్ కోరారు.

### ఆధునిక యంత్రాలు ఇస్తే బెటర్

సిరిసిల్లలో పవర్ లూం క్లస్టర్ ను ఏర్పాటు చేస్తే, స్థానికంగా వేలాది మంది చేనేత కార్మికులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. సంప్రదాయ మెషీన్లు కాకుండా, ఆధునిక యంత్రాలు వారికి అందిస్తే.. ఉత్పాదకత పెరుగుతుందని గిరిరాజ్ సింగ్ కు తెలిపారు. కార్మికులు సాధ్యమైనంత త్వరగా నేత ఉత్పత్తులను అందిస్తూ, అప్పుల బాధ లేకుండా కుటుంబాన్ని పోషించుకుంటారని పేర్కొన్నారు. నాణ్యమైన వస్త్రాలను అందించడంతోపాటు వారి మధ్య ఆరోగ్యకరమైన పోటీతత్వాన్ని పెంచుతాయన్నారు. పావలా వడ్డీకే రుణాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. తన అభ్యర్థనపై గిరిరాజ్ సింగ్ సానుకూలంగా స్పందించారని.. యార్న్ డిపో ఏర్పాటుతోపాటు పవర్ లూం క్లస్టర్ మంజూరుపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామన్నట్లు తెలిపారు. 80 శాతం సబ్సిడీ, పావులా వడ్డీకే రుణాలు వంటి అంశాల అమలు సాధ్యాసాధ్యాలపై ఉన్నతాధికారులతో చర్చించి కేంద్ర మంత్రి నిర్ణయం తీసుకుంటారన్నారు.

# ములుగు అడవిలో విధ్వంసం

మ్మొత్తం 50 వేలకు పైగా చెట్లు విరిగిపడ్డాయి. గతంలో ఎప్పుడూ జరగని విధంగా గాలులు విరుచుకుపడి చెట్లు నేలకూలటం పట్ల అటవీ శాఖ అధికారులు సైతం ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఫారెస్ట్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ఆగస్టు 31 సాయంత్రం 5:30 %-% 7:30 గంటల మధ్య రెండు గంటల వ్యవధిలోనే ఈ విధ్వంసం జరిగింది. ఏటూరు నాగారం మండలం కొండాయి నుంచి మేడారం మీదుగా తాడ్వాయి మండలం గోనెపల్లి వరకు సుమారుగా 15 కి.మీ వ్యవధిలో దాదాపు 500 ఎకరాల్లో 50 వేల చెట్లు నేలకూలాయి. ఈ విధ్వంసంలో అడవిలోని అరుదైన ఎగిస, జువ్వి, నారెప, నల్లమద్ది, తెల్లమద్ది, మారేడు, నేరేడు, ఇప్ప వంటి మిశ్రమ జాతుల చెట్లు కుప్పకూలిపోయాయి. జరిగిన విధ్వంసంపై జిల్లాకు చెందిన మంత్రి సీతక్క ఆరా తీశారు. జిల్లా ఫారెస్ట్ అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఇన్ని వేల చెట్లు నేలకొరగటంపై మంత్రి విస్మయం వ్యక్తం చేశారు. గతంలో తానెన్నడూ ఇటువంటి విధ్వంసం చూడలేదని అన్నారు. సుడిగాలుల వల్ల వేల చెట్లు నేలకొరగటంపై విచారణకు ఆదేశించామన్నారు. డ్రోన్ కెమెరాల సహాయంతో జరిగిన నష్టాన్ని అంచనా వేయిస్తున్నామని చెప్పారు. వనదేవతలు సమ్మక్క-సారక్కల దయవల్లనే ఎటువంటి ప్రమాదం చోటు చేసుకోలేదని మంత్రి సీతక్క అన్నారు. ఈ గాలి విధ్వంసం గ్రామాల్లో జరిగి ఉంటే భారీగా ప్రాణ, ఆస్తి నష్టం జరిగి ఉండేదని అన్నారు. అమ్మ దయ వల్లే ప్రమాదం తప్పిందని చెప్పారు. ఆ తల్లుల దీవెనతోనే ప్రజలు సురక్షితంగా బయట పడగలిగారని అన్నారు. ఈ ఘటనపై కేంద్రం కూడా జోక్యం చేసుకోవాలని కోరారు. కేంద్రం నుంచి పరిశోధన టీంలు రప్పించి కారణాలు గుర్తించాలన్నారు. అటవీ ప్రాంతంలో చెట్లను పెంచేలా ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని మంత్రి సీతక్క కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇక పెను విధ్వసంతో చెట్లు నేలకొరగటంపై అటవీ శాఖ అధికారులు ఇప్పటికే విచారణ మ్మొదలు పెట్టారు. గాలులు వీచిన విధానంపై.. జరిగిన విధ్వంసంపై వారు సైంటిఫిక్ రీసెర్చ్ చేస్తున్నారు. రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ సహకారంతో విధ్వంసానికి గల కారణాలను అన్వేషిస్తున్నారు. త్వరలోనే ఈదురు గాలులు చోటు చేసుకోవటానికి గల కారణాలు తెలుస్తాయని అధికారులు అంటున్నారు.

## హైడ్రా పేరుతో బెదిరిస్తే జైలుకే

బెదిరింపులకు పాల్పడిన విప్లవ సిన్హాపై కేసు నమోదు చేశారు. ఈ వ్యవహారంపై తాజాగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. హైడ్రా పేరుతొ డబ్బు వసూళ్లకు ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అలాంటి వారిని జైలుకు పంపుతామని వార్నింగ్ ఇచ్చారు. హైడ్రా పేరుతో ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే తమ దృష్టికి తేవాలని రంగనాథ్ కోరారు. బఫర్ జోన్, సామాజిక కార్యకర్తల ముసుగులో ఎవరైనా తన పేరుతో కానీ హైడ్రా పేరుతో కానీ డబ్బు వసూళ్లకు పాల్పడితే ప్రభుత్వ విభాగానికి చెందిన అధికారులు, సిబ్బందికి సమాచారం ఇవ్వాలన్నారు. డబ్బు వసూళ్లకు పాల్పడితే వారిపై చట్టపరమైన తీసుకుంటామని కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. హైడ్రా అక్రమ కట్టడాలు మాత్రమే కూలుస్తుందని ప్రజలు అనవసరంగా ఆందోళ చెందాల్సిన పని లేదని అన్నారు. కేటుగాళ్ల మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు.

### అసలేం జరిగిందంటే

అమీన్ పూర్ లో ఓ బిల్డర్ భారీ నిర్మాణం చేపట్టారు. అన్ని అనుమతులతో నిర్మాణ పనులు చేపట్టగా విప్లవ్ సిన్హా అనే వ్యక్తి ఫోన్ చేశాడని బిల్డర్ చెప్పారు. హైడ్రా మీ నిర్మాణాల జోలికి రాకూడదంటే తాను అడిగిన సొమ్ము ముట్టజెప్పాలని, రూ.20 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశాడన్నారు. సిన్హా ఫోన్ కాల్ తో ఆందోళనకు గురైన సదరు బిల్డర్.. పిస్తా హౌస్ వద్దకు వెళ్లి సిన్హాను కలుసుకున్నారు. హైడ్రా చీఫ్ రంగనాథ్ తనకు తెలుసని, అమీన్ పూర్ లో ఏ విషయమైనా రంగనాథ్ తననే అడుగుతారంటూ సిన్హా చెప్పాడన్నారు. రంగనాథ్ తో కలిసి ఉన్న ఫొటోలను చూపించి డబ్బులు డిమాండ్ చేశాడన్నారు. దీంతో తాను పోలీసులకు ఫిర్యాదు చేశానని బిల్డర్ వివరించారు.

## జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలికి హైకోర్టు నోటీసులు

తొలగించేందుకు రాత్రి, పగలు తేడా లేకుండా భారీ పేలుళ్లు జరుపుతున్నారని అందిన ఫిర్యాదు ఆధారంగా విచారణ జరిపిన తెలంగాణ హైకోర్టు సంబంధిత అధికారులకు నోటీసులు ఇచ్చింది. దీనిపై వివరణ ఇవ్వాలని అధికారులకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

గత కొన్ని రోజులుగా జూబ్లీహిల్స్‌లోని నివాస ప్రాంతాల్లో రాత్రి పూట పెద్ద పెద్ద శబ్దాలు వస్తున్నాయని అక్కడ ఉన్న బండరాళ్లను పేల్చేసి వాటిని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని వార్తా పత్రికల్లో వరుస కథనాలు వెలువడుతున్నాయి. అయితే ఈ న్యూస్ పేపర్‌లను గుర్తించి వాటిపై చర్యలు తీసుకోవాలని హైకోర్టు జడ్జి జస్టిస్ నగేష్ భీమపాక, తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్‌కు ఒక లేఖ రాశారు. రాత్రి పగలు అనే తేడానే లేకుండా నిత్యం దాదాపు 10 పేలుళ్లు జరిపి బండరాళ్లను పగలగొట్టి వాటిని తరలిస్తున్నారని ఆ లేఖలో జస్టిస్ నగేష్ భీమపాక పేర్కొన్నారు.

ఇక అర్ధరాత్రి వేళ వినిపిస్తున్న భారీ శబ్దాల కారణంగా పేలుళ్లు జరిపే ప్రాంతానికి సమీపంగా ఉన్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కనీసం నిద్ర కూడా పోవట్లేదని సీజేకు రాసిన లేఖలో ప్రస్తావించారు. ఇక హైకోర్టు జడ్జి రాసిన ఆ లేఖను ప్రజాప్రయోజన వాజ్యంగా స్వీకరించిన హైకోర్టు బుధవారం ఈ పిల్‌పై విచారణ జరిపింది. ఈ నేపథ్యంలోనే ఈ కేసులో రాష్ట్ర భూగర్భ గనులు, పర్యావరణ, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శులతో పాటు హైదరాబాద్ కలెక్టర్, జీహెచ్ఎంసీ కమిషనర్లను ప్రతివాదులుగా చేర్చింది. ఈ పేలుళ్లపై వెంటనే వివరణ ఇవ్వాలని ఐఏఎస్ ఆమ్రపాలితో పాటు మిగితా వారికి కూడా తెలంగాణ హైకోర్టు నోటీసులు ఇచ్చింది.

# సీఎం రేవంత్ రెడ్డికి హరీష్ రావు లేఖ

డిమాండ్ చేశారు.

### హరీష్ రావు రాసిన లేఖలో..

'సెప్టెంబర్ 5న జరిగే టీచర్స్ డే సందర్భంగా టీచర్లకు అదనపు ప్రోత్సాహకాలు అందిచడం ప్రభుత్వం నుంచి ఆనవాయితి. అలాంటి సంప్రదాయాన్ని పాటించకపోగా పాఠాలు చెప్పే గురువులను అర్థాంతరంగా తొలగించి వారికి, వారి కుటుంబాలకు అంతులేని క్షోభను కలిగించారు మీరు. సోషల్ వెల్ఫేర్ విద్యాలయాల్లో పనిచేస్తున్న 6,200 మంది పార్ట్ టైం లెక్చరర్లు, పార్ట్ టైమ్ టీచర్లు, డీఈవోలను ఒకేసారి విధుల నుంచి తొలగించారు. ఇది అత్యంత దారుణమైన చర్య. దీనిని బీఆర్ఎస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాం. గత 3 నెలలుగా వీరికి జీతాలు చెల్లించడం లేదు. పైగా జీతాలు అడిగిన పాపానికి ఏకంగా ఉద్యోగాల నుంచే తొలగించడం సమంజసం కాదు. ఇదేనా మీరు చెపుతున్న ప్రజా పాలన. విద్యా సంవత్సరం మధ్యలో టీచర్లను తొలగిస్తే విద్యార్థులకు కూడా తీరని నష్టం జరుగుతోంది. సిలబస్ పూర్తికాక విద్యార్థులు నష్టపోతారు. తొలగింపునకు గురైన టీచర్లు, వారి కుటుంబాలు అనుభవిస్తున్న బాధలు వర్ణించలేం. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రెసిడెన్షియల్ పాఠశాలలో ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థులకు ఐఐటీ, ఎన్ఐటి కోచింగ్ కూడా అందించే వాళ్లం. ఫలితంగా వేల మంది విద్యార్థులకు ఉన్నత విద్యాలయాల్లో చదువుకునే అవకాశం లభించింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం గురుకులాలలో ఐఐటీ కోచింగ్ ఇచ్చే లెక్చరర్లను సైతం తొలగించారు. దీని వల్ల విద్యార్థులు నష్టపోతున్నారు. కనుక వెంటనే రెసిడెన్షియల్ స్కూళ్లలో ఐఐటీ, ఎన్ఐటి కోచింగును పునరుద్ధరించాలని' బీఆర్ఎస్ డిమాండ్ చేస్తోందని హరీష్ రావు పేర్కొన్నారు. తొలగించిన పార్ట్ టైమ్ టీచర్లు, లెక్చరర్లు, డీఈవోలను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. 3 నెలలుగా పెండింగ్ లో ఉన్న వారి జీతాలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# విజయవాడకు బుడమేరే ప్రధాన సమస్య

ఇవ్వవద్దని చంద్రబాబు సూచించారు. తక్కువ ధరకే కూరగాయలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. విపత్తు సమయంలో మానవత్వం చూపించాలని కోరారు. మృతదేహాలు కనిపిస్తే అధికారులకు చెప్పాలని చంద్రబాబు సూచించారు.

### విమర్శలు సరికాదు

విజయవాడకు బుడమేరు చాలా సమస్యగా తయారైందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. చిన్న చిన్న వాగులన్నీ కలిసి బుడమేరు పెద్దదిగా మారిందని చెప్పారు.

బుడమేరును గత ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. అటు కృష్ణా నది, ఇటు బుడమేరు రెండూ కలిసి విజయవాడను ముంచెత్తాయన్నారు. సహాయచర్యల్లో 32 మంది ఐఏఎస్‌లు పనిచేస్తున్నారన్నారు. 179 సచివాలయాలకు 179 మంది సీనియర్ అధికారులను ఇన్‌ఛార్జులుగా పెట్టామన్నారు. వరద తగ్గుముఖం పడుతున్నందున బురద తొలగింపు చర్యలు ప్రారంభమయ్యాయని చెప్పారు.

### న్యాయం చేస్తాం

వందకు పైగా ఫైరింజన్లు వచ్చి సహాయచర్యల్లో పాల్గొన్నాయని చంద్రబాబు వివరించారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు అందించాలని ఆదేశాలిచ్చామని చెప్పారు. సహాయ చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. ప్రజల అభిప్రాయాలు కూడా తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఎక్కడ ఎలాంటి అవసరమొచ్చినా అండగా ఉంటామని భరోసా ఇస్తున్నామన్నారు. బుడమేరు వద్ద గండ్లు పూడిక చర్యలు కొనసాగుతున్నాయని చంద్రబాబు వెల్లడించారు. పూర్తి స్థాయిలో సహాయం అందుతుందని చెప్పలేమని సాధ్యమైన మేర చేస్తున్నామని స్పష్టం చేసారు.

## ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు అక్రమ, కబ్జా కట్టడాను తొలగించాలి

**– తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలకు ధర్మ చక్రం సంస్థ అధ్యక్షురాలు యామినీ లక్ష్మి**

**హైదరాబాద్** ప్రకృతి విలయ తాండవం.. వర్షం వరద వలయం లో మునిగిన రెండు తెలుగు రాష్ట్రాల కు ఈ దుస్థితి ఎందుకు వచ్చిందో అందరికీ తెలిసిన విషయమే.ఈ నేపద్యం లో ధర్మ చక్రం సంస్థ అధ్యక్షురాలు యామినీ లక్ష్మి స్పందించారు.

త్వరగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు అక్రమ, కబ్జా కట్టడాలని తొలగించి.. కనీసం వచ్చే సంవత్సరం వర్షాలు వచ్చే లోపల.. అన్నీ సరి దిద్ది బాగు చేయాలని కనీసం వచ్చే సంవత్సరం వర్షాలు వచ్చే లోపల.. అన్నీ సరి దిద్ది బాగు చేయాలని తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలను కోరారు. గత ప్రభుత్వం చేసిన తప్పులు కావచ్చు, ఉన్న ప్రభుత్వాలు ఇప్పటికయినా కళ్ళు తెరచుకుని అక్రమణలకు, కబ్జాలకు గురైన చెరువులు, గుంటలు, వాగులు, వంకలని.. యధావిధిగా ఉండేలా చూడాలి.

. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రం లో హైడ్రా తో అక్రమ కట్టడాలను కూల్చివేయడం మొదలైన్ది.. ఇంకా ఎన్నో వున్నాయి.. ఈలోపు ప్రకృతి విపత్తు సంభవించడం.. బాధాకరమని.. అసలు కొండలు, గుట్టల్ని పిండి చేసి అక్రమంగా కట్టిన వాటిని, అడవులని నరికి కట్టిన కట్టడాలను వెంటనే కూల్చివేసి.. వాటి ధర్మాలని అవి అంటే ప్రకృతి ని నాశనం చేస్తే తిరిగి మనల్ని నాశనం చేస్తుంది..జంతువులు, ప్రకృతి వాటి ధర్మం అవి పాటిస్తున్నాయి.. కాని మనిషి వాటిని పాటించడంపాటించడం లేదని యామినీ లక్ష్మి ఆవేదన వ్యక్తం చేసారు.

## గణేషుడి యాత్రలో విద్యుత్ షాక్.. ఐదుగురికి గాయాలు

**రంగా రెడ్డి** అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గణేశుని యాత్రా లో కరెంట్ ప్రమాదం సంభవించింది. గణేష్ విగ్రహం తీసుకో వెళుతుండగా వాహనానికి కరెంట్ షాక్ తగిలింది. కరెంట్ వైర్లను తగణేషుని విగ్రహం తగిలింది.

దాంతో ట్రాక్టర్ లో ఎర్తింగ్ దిగింది. పలితంగా ట్రాక్టర్ టైర్లు పగిలిపోయాయి. ఈ ఘటన లో ఐదు మందికి గాయాలు కావడంతో, స్థానికుల సహాయంతో వారిని దగ్గర లో ఉన్న ఓ ప్రైవేట్ ఆసుపత్రి తరలించారు. సమాచారం అందుకున్న విద్యుత్ శాఖ అధికారులు ఘటన స్థలానికి చేరుకుని కరెంట్ ను నిలిపివేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న అత్తాపూర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## తండా వాసుల ఆందోళన

**మహబూబాబాద్** సిరోల్ మండలం కాంపల్లి శివారు బిల్యా నాయక్ తండా గ్రామపంచాయతీ ముందు తండవాసులు ఆందోళనకు దిగారు.
పంచాయతీ కార్యదర్శి గత వారం రోజుల నుండి గ్రామపంచాయతీకి రాకపోవడంతో తండావాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఐదు ఆరు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి తండాలో తాగటానికి నీళ్ళు లేవంటూ గ్రామపంచాయతీ ముందు మా కార్యదర్శులు సస్పెండ్ చేయాలంటూ ఆందోళనకు దిగారు.

# రోడ్డు నీళ్లపాలు..

# డబ్బులు కాంట్రాక్టర్ పాలు

## -రోడ్డు నిర్మాణంలో నాణ్యతకు తిలోదకాలు





- ఎక్కడి గుంతలు అక్కడే మూసేది ఎవరు.?
- దారుణంగా దెబ్బతిన్న రహదారులు
- మరమ్మత్తుల పేరుతో దండుకుంటున్న అధికారులు, కాంట్రాక్టర్
- జిహెచ్ఎంసిలో పాలనపై విఫలమైన కమిషనర్ ఆమ్రపాలి
- జిహెచ్ఎంసి అన్ని విభాగాలలో అవినీతి దే రాజ్యం
- కంకర పేరుతో కాంట్రాక్టర్లకు, అధికారులు లబ్ధి
- వాడేది స్థానిక మెటీరియల్
- ట్వీట్ చేసిన ఫిర్యాదులు చేసిన స్పందించని కమిషనర్, జోనల్ కమిషనర్లు
- ప్రజలకు తప్పని అవస్థల ప్రయాణం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రహదారులు ప్రగతికి చిహ్నాలు. అలాంటి రోడ్డు నిర్మాణం కాంట్రాక్టర్ల కక్కుర్తి. అధికారుల అవినీతికి చిహ్నంగా నిలవబోతోంది. బాగున్న రోడ్డు స్థానంలో కొత్తగా రోడ్డు నిర్మాణాలు చేపడుతూ ఇటు కాంట్రాక్టర్లు, అటు అధికారులు భారీగా అవినీతికి పాల్పడుతున్నారు. రోడ్డు నిర్మాణంలో నిబంధనలు పాటించడం లేదు. క్వాలిటీ కంట్రోల్ శాఖ తనిఖీలు లేవు. ఇంకేముంది పది కాలాల పాటు పదిలంగా ఉండాల్సిన రోడ్డు నిర్మాణంలో నాణ్యత డొల్లతనం. అవినీతి మయం కనిస్తోంది. గ్రేటర్ హైదరాబాద్ మహానగరంలో ఈ చిత్రాన్ని చూస్తే కాంట్రాక్టర్ల కక్కుర్తి , అధికారుల అవినీతి ఏ స్థాయిలో ఉందో ఈ రోడ్డు దుస్థితి అద్దం పడుతోంది.అడుగడుగునా గుంతలు, కొన్నిచోట్ల పూర్తిగా దెబ్బతిన్న దారులు, ఇంకొన్ని చోట్ల రోడ్లే లేక అవస్థలు. ఆ వీధి రోడ్డు, ఈ ఊరి రోడ్డు అన్న తేడా లేదు. ఒక్కసారి దెబ్బతిందంటే మళ్లీ బాగుపడడం కష్టమేనన్న రీతిలో హైదరాబాదులోని రోడ్ల పరిస్థితి మారిపోయింది. ముఖ్యంగా జిహెచ్ఎంసి పరిధిలో దెబ్బతిన్న రోడ్లకు ప్యాచ్ వర్కులు వేయడంలో జిహెచ్ఎంసి అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. ఒకవేళ వేసినా అమ్యామ్యాలకు తలొగ్గి జిహెచ్ఎంసి అధికారులు తూతూమంత్రంగా పనులు చేసి చేతులు దులుపుకుంటున్నారు. ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నా అధికారులు హైదరాబాద్ రహదారులపై నిర్లక్ష్య వైఖరి అవలంభించడం పట్ల సర్వత్రా నిరసనలు వ్యక్తం అవుతున్నాయి.భాగ్యనగరంలో రోడ్లు రక్తసిక్తంగా మారుతున్నాయి. ఇటీవలే కురిసిన వర్షాలకు గుంతలుగా మారిన రహదారులు వాహనదారుల పట్ల మృత్యుపాశంలా వెంటాడుతున్నాయి. రోడ్లపై గుంతలే కారణం కావడం గమన్హారం.జిహెచ్ఎంసి పరిధిలో రోడ్ల పరిస్థితి హస్తవ్యస్తంగా మారింది గతంలో అధికారులు వేసిన రోడ్లు ఎంత నాసిరకంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు ఏమైనా అంటే సిసి రోడ్ల పేరుతో అవసరం లేకున్న హైదరాబాద్ లో ఇష్టా రాజ్యాంగ సిసి రోడ్లు వేసి కాంక్రీట్ జంగల్ గా మార్చేశారు మారుస్తున్నారు కూడా. జిహెచ్ఎంసి అధికారుల అవినీతి మూడు పూలు ఆరు కాయలుగా సాగుతుందని చెప్పడంలో అతిశయోక్తి లేదని చెప్పాలి. మరమ్మత్తుల పేరుతో బెస్ట్ కంకర కలిపి రోడ్లమీద పోసి వెళ్లిపోవడం తప్ప సిమెంటు ఎక్కడ కనిపించదు ఈరోజు చేసిన ప్యాచ్ వర్క్ రేపటికి పట్టా ఉండదు రాత్రికి రాత్రికి డస్ట్ లేచిపోయి కంకరాలు తేలి అత్యంత దారుణంగా తయారవుతుంది పరిస్థితి ఇలా ఉంది జిహెచ్ఎంసి కమిషనర్ల పాలన, సిఆర్ఎంపి నిర్వాకం ఇంత జరుగుతున్న జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి జోనల్ కమిషనర్లు పట్టించుకోకపోవడం కిందిస్థాయి అధికారులకు కాంట్రాక్టర్లకు పూర్తిగా కలిసివస్తుంది ఇప్పటికైనా అధికారులు మారి ప్రజల అవసరాలు తీర్చి నాణ్యత పాటించని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని నగర ప్రజలు కోరుతున్నారు.

### పనుల్లో కనిపించని నాణ్యత

ఇంటి నుంచి బయటకు వెళ్లిన వ్యక్తి తిరిగి క్షేమంగా ఇంటికి వస్తాడా రాడా అని ఎదురు చూసే పరిస్థితి ప్రస్తుతం నెలకొంది గ్రేటర్ హైదరాబాద్ నగరంలోని పరిస్థితి .ఇప్పటి వరకు ఈ రోడ్ల దుస్థితి చూస్తుంటే చేపట్టిన పనుల్లో ఎక్కడా నాణ్యతా ప్రమాణాలు పాటించిన దాఖలాలు లేవనేవి అర్థమవుతుంది. అవినీతి అధికారుల నిర్లక్ష్యంతో కాంట్రాక్టర్ల కక్కుర్తి తో కొద్ది రోజులకే గుంతలు పడుతున్న రోడ్లను చూస్తుంటే అర్థమవుతుంది కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం అధికారుల, పాలకుల కాసుల బుద్ధి.

## జంగారెడ్డిగూడెం ఆసుపత్రిలో

# రోగిపై కూలిన స్లాబ్





పోలవరం (ప్రశ్న న్యూస్) జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రిలో బుధవారం డయాలసిస్ పేషెంట్ పై ప్లాస్టర్ ఆఫ్ పారిస్ స్లాబ్ కూలింది దీంతో రోగితలకు తీవ్రగాయమైంది స్పందించిన ఆసుపత్రి సిబ్బంది హెూటా హెూటాన బాధితుడికి సపర్యలు చేసి గాయమైన చోట కుట్లు వేశారు దయలాసిస్ విభాగంలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ స్లాబ్ బలహీనంగా ఉండటం వలన ఇలా జరిగిందని తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి బాగు చేయించాలని ఆసుపత్రికి వచ్చేవాళ్లు భయ ప్రాంతాలకు గురి అవుతారని భయపడుతున్నారు రోగి బంధువులు ఆర్పించారు

# ముఖ్యమంత్రులు రాజులేం కాదు

## - సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** రాష్ట్ర అటవీ శాఖ మంత్రి, కీలక అధికారుల అభిప్రాయాలను పట్టించుకోకుండా ఏకపక్ష ధోరణితో రాజాజీ టైగర్ రిజర్వ్ డైరెక్టర్‌గా ఒక ఐఎఫ్ఎస్ అధికారిని నియమించిన ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామీని సుప్రీంకోర్టు గట్టిగా మందలించింది. ప్రభుత్వాధినేతలైన ముఖ్యమంత్రులు పూర్వకాలంలో రాజులు మాదిరిగా భావించుకోవద్దని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. మనం భూస్వామ్య యుగంలో లేమని, ముఖ్యమంత్రి అయినంత మాత్రనా ఏమైనా చేయగలరా? అని న్యాయమూర్తులు బీఆర్ గవాయ్, పీకే మిశ్రా, కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ప్రశ్నించింది. మన దేశంలో జన విశ్వాస సిద్ధాంతం లాంటిది ఉందని, కార్యనిర్వాహక అధిపతులుగా ఉన్న సీఎం పాత రోజుల్లో రాజుల మాదిరిగా వ్యవహరించొద్దని పేర్కొంది. బాధ్యతలు అప్పగించిన ఐఎఫ్ఎస్ అధికారిపై శాఖాపరమైన విచారణ పెండింగ్‌లో ఉందని, అలాంటి అధికారిపై ముఖ్యమంత్రికి ప్రత్యేక ప్రేమ ఎందుకని బెంచ్ ప్రశ్నించింది. డెస్క్ ఆఫీసర్, డిప్యూటీ సెక్రటరీ, ప్రిన్సిపల్ సెక్రటరీ, మంత్రి ఇంతమంది అభిప్రాయాలతో ముఖ్యమంత్రి విభేదిస్తున్నారంటే కారణం ఉండే ఉంటుందని, ఆయన మనసులో వేరే దరఖాస్తు ఉండొచ్చని, అందుకే ఆయన విభేదిస్తున్నారేమోనని కోర్టు వ్యాఖ్యానించింది. కాగా సెప్టెంబర్ 3న సదరు అధికారి నియామక ఉత్తర్వులను ఉపసంహరించుకున్నట్టు ధర్మాసనానికి ఉత్తరాఖండ్ ప్రభుత్వం తెలిపింది. కాగా సీఎం పుష్కర్ ధామీ నియమించిన సీనియర్ ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ అధికారి రాహుల్‌పై క్రమశిక్షణా చర్యలు ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్నాయి. ఆయనను రాజాజీ టైగర్ రిజర్వ్ అధికారిగా నియమించకూడదని నోట్‌లో పేర్కొన్నప్పటికీ ముఖ్యమంత్రి లెక్కచేయలేదు. దీంతో ఈ నిర్ణయాన్ని సవాలు చేస్తూ కోర్టులో పిటిషన్ దాఖలైంది.

# కోట్లు కురిపిస్తున్న మట్టి వ్యాపారం

- యథేచ్ఛగా అక్రమ మట్టి దందా.. - తవ్వుకున్నోడికి తవ్వుకున్నంత
- చుట్టుగుంట చెరువుల్లో యథేచ్ఛగా తవ్వకాలు - టన్నుల కొద్దీ లోడ్లతో వెళ్తున్న మట్టి టిప్పర్లు
- చోద్యం చూస్తున్న ఇరిగేషన్, మైనింగ్ రెవెన్యూ, గనులశాఖ అధికారులు
- రోడ్లు ధ్వంసం పొంచిఉన్న ప్రమాదం - అనుమతులు లేకున్నా తవ్వకాలు
- కోట్లలో ప్రభుత్వ వాదానికి గండి



**హైదరాబాద్/అమరావతి( ప్రశ్న న్యూస్)** తెలంగాణ ఆంధ్ర పదేశ్ తెలుగు రాష్ట్రాలలో మట్టి వ్యాపారం ఓ జోరుగా సాగుతోంది రెండు రాష్ట్రాలలో అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ కోట్లు గడిస్తున్నారు అక్రమ వ్యాపారులు. ఓజిలి మండలం లోని కొండవల్లిపాడు పంచాయతీ పరిధిలోని చుట్టుగుంట చెరువుల్లో మట్టి దందా విచ్చలవిడిగా కొనసాగుతుంది. ఎలాంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా మట్టి తవ్వకాలు చేపడుతుండటంతో అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఓజిలి మండలం లో అక్రమార్కులు చెలరేగిపోతున్నారు. పచ్చని చెరువులను,కొండలను పిండి చేసేస్తున్నారు. వాగులు, చెరువులు, ప్రభుత్వ భూముల్లోని మట్టిని తవ్వి తరలించేస్తున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా గ్రావెల్, మట్టి తవ్వకాలు యథేచ్ఛగా సాగుతున్నా రెవెన్యూ, ఇరిగేషన్ , మైనింగ్,గనుల శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారన్న విమర్శలున్నాయి. అక్రమార్కులకు అధికారుల అండదండలు ఉండడంతో ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి.ప్రకృతి సంపదకు ఆనవాళ్లు చెరువులు. ప్రభుత్వ భూములు,ప్రకృతి రమణనీయతకు అద్దంపట్టేలా పచ్చందాలను తన ఒడిలో బంధించుకుని ఆహ్లాదం పంచేవి చెరువులు , ప్రభుత్వ భూములు వందల ఏళ్ల నుంచీ చరిత్రకు సజీవ సాక్ష్యంగా ఉంటూ స్థానికతకు నిలువుటద్దంలా నిలుస్తున్న చెరువులు, ప్రభుత్వ భూములు, క్రమంగా కరిగిపోతున్నాయి. అధికారుల కళ్లముందే దర్జాగా సాగుతున్న మట్టిదందా అక్రమార్కులకు కాసులు కురిపిస్తుండగా.. ప్రకృతి సంపద రోజురోజుకు కరిగిపోతోంది. ఓజిలి మండలం లోని కొండవల్లిపాడు పంచాయతీ పరిధిలోని చుట్టుగుంట చెరువులో జోరుగా సాగుతున్న అక్రమ మట్టి తవ్వకాలతో చెరువులు ఆనవాళ్లు లేకుండా కనుమరుగవుతున్నాయి. ప్రభుత్వానికి ఆదాయమైనా వస్తుందా అంటే అదీ లేదు. మామూళ్ల మత్తులో జోగుతున్న అధికార యంత్రాంగం ఉదాసీనంగా వ్యవహరిస్తుండటంతో.. అక్రమార్కులకు చెరువులు కాసులు కురిపిస్తుండగా.. ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి పడుతోంది. మీరు కోట్ల రూపాయలు విలువచేసే మట్టిని దర్జాగా ఎలాంటి అనుమతులు లేకుండా సంపాదించుకుంటున్నారు.అక్రమ మట్టి తవ్వకాలపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన ఇరిగేషన్ ,మైనింగ్ ప్రభుత్వ శాఖలు.. మామూళ్ల మత్తులో జోగుతూ చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నందు వల్లే అక్రమార్కుల ఆటలు



సాగుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. నిరంతరం పర్యవేక్షించాల్సిన అధికార యంత్రాంగం అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదన్న విమర్శలూ ఉన్నాయి. అక్రమ మైనింగ్ తీవ్ర ప్రభావమే చూపుతోంది. దీనివల్ల ప్రభుత్వ ఆదాయానికి కోట్లల్లో గండిపడుతుందని విమర్శలు వినిపిస్తున్నాయి. అక్రమ మట్టి తవ్వకాలు సాగిస్తున్న ప్రాంతాల్లో అధికారుల అందదండలు పుష్కలంగా ఉన్నాయని చెప్పి వ్యాపారులు బెదిరింపులకు దిగుతున్నారు. ఫలితంగా కోట్ల రూపాయలు ప్రభుత్వాదానికి గండిపడుతుంది.అప్పుడో ఇప్పుడో తనిఖీలకు వెళ్లే అధికారులు నెలవారీలు అందుతుండటంతో చూసీచూడనట్లు వదిలేస్తున్నారని విమర్శలు ఉన్నాయి. ఇకనైనా ఉన్నతాధికారుల స్పందించి అనుమతులు లేకుండా అక్రమంగా చెరువులో మట్టిని తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# కూకట్‌పల్లి ఎమ్మెల్యే

# కృష్ణారావు కాదు కబ్జారావు

- ఎమ్మెల్యే పై బిజెపి తిరుపతి యాదవ్ ఘాటు వ్యాఖ్యలు
- కృష్ణారావు హయంలోనే చెరువు భూములన్నీ అన్యాక్రాంతం
- పేద ప్రజల జోలికి వస్తె ఖబడ్దార్
- ధనవంతులు, వ్యాపార కార్యకలాపాలు జరుపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**కూకట్ పల్లి ఎమ్మెల్యేకు కబ్జారావు అని ప్రజలు బిరుదు నిచ్చారని ఓల్డ్ బోయిన్ పల్లి బీజేపీ కంటేస్టడ్ కార్పొరేటర్ ఏనుగుల తిరుపతి యాదవ్ ఆరోపించారు.**



ఓల్డ్ బోయిన్పల్లి (ప్రశ్న న్యూస్) బిజెపి ఏనుగుల తిరుపతి యాదవ్ నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తిరుపతి యాదవ్ మాట్లాడుతూ పేదల ఇళ్లను తొలగించాలని తాను పిర్యాదు చేసినట్లు ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యల పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదల ఇళ్లను కాపాడడం కోసం వారికి అండగా ఉండడం కోసం స్పందించింది తానేనని తెలిపారు. అంతేకాకుండా హరిజన భస్తికి ఎంపీ ఈటలను తీసుకు వచ్చి వారికి భరోసాను, ధైర్యాన్ని కలిగించింది కూడా తానేనని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే అయి ఉండి పేద ప్రజలకు నోటీసులు వచ్చిన తరువాత వారం రోజులకు రావడం సిగ్గు చేటని అన్నారు. ఇన్ని రోజులు మద్యం మత్తులో ఉన్నావా అని ప్రశ్నించారు. అంతేకాకుండా బోయిన్ చెరువుని అభివృద్ధి పేరుతో ఎమ్మెల్యే స్థానిక కార్పొరేటర్ కోట్ల రూపాయలు దండుకొని ఎఫ్ టి ఎల్ భూమి అంతా అన్యాక్రాంతం అవుతున్న పట్టించుకోలేదని ఆరోపించారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ కను సైగలలోనే వారి తాబేదారులు పేద మధ్యతరగతి ప్రజలకు అమ్మడం ద్వారా కోట్లల్లో డబ్బులు దండుకున్నారని పేర్కొన్నారు. ఎఫ్ టి ఎల్ భూములని తెలియక కొన్న అమాయక ప్రజలు మోసపోయారని వెల్లడించారు. అనేక ఏళ్ల నుండి ఉంటున్న పేద ప్రజల జోలికి వెళ్లకుండా గత

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588